ప్రతి వారం మంచిది!
విక్కీ
బార్లీ బిస్కత్తులు
ఏలేశ్వరం బిస్కట్ కంపనీ వారు
తయారుచేసి కలర్లు 4.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 240

నంది గోల్డు కవరింగ్ వర్క్సు
చిలకలపూడి, P.O. మచిలీపట్టణం. A.P.

విజయవాడ, శనివారం 4-12-1965 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 8 పైసలు

రాజస్థాన్ సరిహద్దులో భారత్, పాక్ గస్తీ దళాలమధ్య సంఘర్షణ

లోక్ సభలో చవాన్ ప్రకటన: పోరాటం కొనసాగుతున్నట్లు వెల్లడి

పెద్దఎత్తున దాడికి టాంకులతో సహా శత్రువు మోహరింపు: ఎదుర్కోవటానికి భారత్ సన్నద్ధత

పెక్కు చోట్ల పాక్ కాల్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 3 : రాజస్థాన్ రంగంలో భారతీయ చౌకీలపై పాకిస్తానీయులు కాల్పులు జరుపుతున్నట్లు, గస్తీ దళాల మధ్య సంఘర్షణలు జరుగుతున్నట్లు, పెక్కు వార్తలు అందుతున్నవి. తానాట్, సెథివాలా, గోటారు ప్రాంతాలలో ఈ సంఘర్షణలు జరుగుతున్నట్లు వార్తలు వచ్చినవి. బార్మర్ రంగానికి, అభిముఖంగా పాకిస్తానీ సైనికదళాల సంచలనంకూడా కావచ్చున్నది.

డిసెంబరు 1న లాహోర్ రంగంలోని బుర్కీకి నైఋతి ప్రాంతంలోగల భారతీయ దళాలపై పాకిస్తానీ టాంకుదళాలు కొన్ని రవుండ్లు కాల్పులు జరిపినవి.

నవంబరు30, డిసెంబరు 1తేదీలలో ఛాసిన్, దోగ్రాయ్, బుర్కీ, జమున్, చవన్‌వాలా ప్రాంతాలలో పాకిస్తాన్ దళాలు మరతుపాకులతో కాల్పులు జరిపినవి.

జమ్మూ ప్రాంతంలో భారత భూభాగంలో కొందరు సైనికులు చొచ్చుకొనివచ్చి, తేలిక రకం మరతుపాకులతో కాల్పులు జరిపారు. మన సైనికులు ఎదురు కాల్పులు జరుపగా, వారు పారిపోయారు.

డిసెంబరు 1న పాకిస్తాన్ జెట్ విమానం ఛాసిన్, దోగ్రాయ్, జమ్మూ ప్రాంతాలలోని భారతీయ స్థావరాలమీదుగా ఎగిరింది.

నియాల్‌కోట రంగంలోని ఫిల్లోరా ప్రాంతంలో పాకిస్తానీ దళాలు డిసెంబరు 1న భారతీయ సైనికులపై, సమితి ప్రతినిధి సమక్షంలో తేలిక రకం మరతుపాకులతో కాల్పులు జరిపాయి.

తాష్కెంట్ సమావేశంలో తమ వాదనకు బలం చేకూర్చుకోవటానికి పాకిస్తాన్ ఎత్తు

న్యూఢిల్లీ, డిసెంబరు 3:

రాజస్థాన్ సరిహద్దులోని టనాట్ ప్రాంతంలో గత 48 గంటలలో భారత్, పాక్ గస్తీ దళాలమధ్య కొన్ని సంఘర్షణలు జరిగాయి మన బలాల స్థానాలకు సమీపంలో కొన్ని చోట్ల పాకిస్తాన్ తన సేనలను మోహరించింది అని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్ సభలో ప్రకటించారు.

సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ టనాట్ ప్రాంతంలో కొన్నిచోట్ల నిన్నటి నుంచి పాక్ దాడులు జరుగుతున్నాయనీ, "ఇప్పుడుకూడా బహుశా పోరాటం జరుగుతుండవచ్చు. నాకు వివరాలు తెలియదు" అని రక్షణమంత్రి వివరించారు.

పెద్దఎత్తున సైనిక బలంతో పాకిస్తాన్ యుద్ధవిరమణను ఈ సందర్భంలో ఉల్లంఘిస్తున్నది. యుద్ధవిరమణానంతరం, రాజస్థాన్ సరిహద్దులో అక్కడక్కడ దూరంగా ఉన్న చౌకీలను ఆక్రమించుకొని, ఇప్పుడు వాటికి మధ్య సంబంధాలను ఏర్పరచాలని పాకిస్తాన్ యత్నిస్తున్నదనీ, ఆ పిమ్మట ఆ ప్రాంతమంతా తమ ఆధీనంలో ఉన్నట్లుగా వాదించాలని వారి ఎత్తు అనీ, అయితే వారిని ఈ విషయంలో మనం ప్రతిఘటిస్తామని ఆయన అన్నారు.

బార్మర్ రంగానికి అభిముఖంగా పాకిస్తాన్ ప్రాంతంలో వారి పదాతిదళాలు టాంకులు, శతఘ్నిబలాలు సమీకృతమై ఉన్నట్లు కనిపించిందని ఆయన పేర్కొన్నారు.

ఈ చర్యలకు పూనుకోవటంలో పాక్ ఉద్దేశం ఏమిటో వూహించటం కష్టసాధ్యమనీ, సమితి కార్యదర్శి ప్రతినిధి అయిన జనరల్ మురాంబియో త్వరలో రానున్నారు గనుక ఈ లోగానే మన భూభాగాలలోకి ప్రవేశించనేది వారి ఉద్దేశం కావచ్చునని ఆయన విపరించారు.

సరిహద్దువరకు మన గస్తీ దళాలు వెళ్లకుండా నిరోధించటంద్వారా ఆ ప్రాంతం తమ ఆధీనంలో ఉన్నట్లు చిత్రించాలనీ, ఉపసంహరణ సమస్యపై తమ వాదం చెల్లింప చేసుకోవాలనీ పాకిస్తాన్ బహుశా యత్నిస్తుండవచ్చునని శ్రీ చవాన్ అన్నారు.

మన ప్రధాని, వారి అధ్యక్షుడు సమావేశమయ్యేలోగా తమ వాదాన్ని బలపరచు కోవాలనేదికూడా వారి ఉద్దేశం కావచ్చు.

అయితే యుద్ధవిరమణ ఉల్లంఘనల ద్వారా పొందిన ఫలితాలను పాకిస్తాన్‌ను భుక్తం చేసుకోనియరాదు అని రక్షణమంత్రి అన్నారు.

పాకిస్తాన్ సైనిక పాటవాన్ని పెంపొందించే పథకాన్ని ఇప్పట్లో అమెరికా అందజేయబోదనే భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శ్రీ హామీదాజీ ప్రశ్నకు సమాధానం చెబుతూ, రాజస్థాన్ సరిహద్దులో "భారీ ఎత్తున దాడి!" పాకిస్తాన్ సన్నాహాలు చేస్తున్నదన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని, దాని నెదుర్కొనటానికి మనం సన్నద్ధంగానే ఉన్నామనీ రక్షణ మంత్రి అన్నారు.

భారత భూభాగానికిచెందిన 2 వేలనుంచి 2500 చ్చెల్లవరకు విస్తీర్ణం కల ప్రాంతాన్ని స్వాధీన పరుచుకొన్నామన్న పాక్ ప్రకటన కేవలం అభూత కల్పన శ్రీ చవాన్ అన్నారు.

అయితే పాకిస్తాన్ బలాలు మన భూభాగంపై ఉన్నమాట వాస్తవమేనని వాటిని గెంటివేయటానికే మనం యత్నిస్తున్నామని కానీ మనం యుద్ధ విరమణను ఉల్లంఘిస్తున్నామన్న ఆరోపణకు తావు లేకుండా యత్నిస్తున్నామనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్ అతిక్రమణకు ఎదుర్కొనటానికై ప్రభుత్వం సైనిక బలాలపై ఆధారపడి ఉన్నదని ఆయన వివరించారు.

ఈ పరిణామాలను ఎప్పటికప్పుడు మిత్రదేశాలకు తెలుపుతున్నామని కూడా ఆయన వివరించారు. పాకిస్తాన్ ఆక్రమణలోఉన్న 23భారత చౌకీలలో 10 చౌకీలనుంచి వారిని గత రెండు వారాలలో గెంటివేయటం జరిగిందని ఆయన అన్నారు.

భారతప్రభుత్వ సరఫరా, సాంకేతికాభివృద్ధి శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నవంబరు 30 న న్యూఢిల్లీలో పునర్నిర్మిత కేంద్ర కొమగోలు సలహామండలి ప్రథమ సమావేశాన్ని ప్రారంభించినప్పటి దృశ్యం.

రాష్ట్ర విశ్వవిద్యాలయాల చట్టంలో మార్పులకు కేంద్ర స్థాయి సంఘం

గ్రాంట్ల సంఘం సూచన: కొత్త చట్టం అమలు కాకుండా నిలపాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి

విద్యా వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యంపై శాసనసభలో ముఖ్యమంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసంబరు 3:

ఆంధ్రప్రదేశ్ లోని మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించి, రాష్ట్ర శాసన సభ ఇటీవల చేసిన శాసనం అమలును "నిల్వవలసింది"గా కేంద్ర ప్రభుత్వాన్ని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరాలని విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం నిశ్చయించుకున్నట్లు తెలియవచ్చింది.

విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై, ఈ విషయం చర్చించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల స్వరూప స్వభావాలను పరిశీలించేందుకు కేంద్ర విద్యాశాఖ, విశ్వవిద్యాలయాల విరాళాలసంఘం ప్రతినిధులతో రాష్ట్రప్రభుత్వం ఒక చిన్న ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం సూచించినట్లు తెలిసింది. రాష్ట్ర విశ్వవిద్యాలయాల చట్టాలలో చేయదగు సవరణలను గూర్చి ఈ ఉపసంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది.

ఆంధ్ర, ఉస్మానియా, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల చట్టాలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇటీవల చేసిన సవరణలు విశ్వవిద్యాలయాలస్వయంనిర్ణాయకప్రతిపత్తినిరిమిలం చేస్తున్నాయన్న భావంతో అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు వాటిని ఆమోదించలేక పోయింది.

ఈ శాసనం విషయమై కేంద్ర విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. కొఠారీల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు కూడా జరిగాయి.

కేంద్రవిద్యామంత్రి వ్యక్తం చేసిన అభిప్రాయాలపట్ల విరాళాల సంఘం హర్షం వ్యక్తం చేసిందనీ, డా. కొఠారీ చేసిన సూచనను కూడా అది ఆమోదించిందనీ తెలియవచ్చింది.

సవరణబిల్లులలోవున్న కొన్ని అంశాలు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల శ్రేయస్సుకు, ప్రగతికి అనుగుణంగా లేవని విరాళాల సంఘం అభిప్రాయపడింది. ఈనాడు దేశంలో ఉన్నత విద్యావ్యవస్థ "క్లిష్టదశ"లో ఉన్నదనీ, ఆ యా రాష్ట్రప్రభుత్వాలు విశ్వవిద్యాలయాలకు సంబంధించి పెద్దపెట్టున ఏ శాసనాన్ని, కేంద్ర విద్యాశాఖతోనూ, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘంతోనూ సంప్రదించకుండా ప్రవేశపెట్టరాదన్న సంప్రదాయాన్ని నెలకొల్పాలనీ కూడా సంఘం అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

విశ్వవిద్యాలయాల స్వరూప స్వభావాలకు సంబంధించిన సూత్రాలమీద వ్యవహరించవలసి వచ్చినప్పుడు అఖిల భారతస్థాయిలో కొంత సమన్వయం అవసరమనీ, దేశవ్యాప్తంగా ఉన్నతవిద్యాభివృద్ధి, సమన్వయాలతో ప్రత్యేక సంబంధంకల విరాళాల సంఘంవంటి సంస్థల అభిప్రాయాలు సమగ్రంగా పరిశీలించేందుకు ఒక యంత్రాంగం ఉండాలనీ కూడా సంఘం భావించింది.

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, డిసెంబరు 3 : అంతర్విశ్వవిద్యాలయాలబోర్డు స్థాయిసంఘంవారు ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులవల్ల అనుసంధానాన్ని రద్దుచెయ్యాలని అనుకున్నట్లు ప్రభుత్వానికి ఏమీ వ్రాత

(మిగతా 4 వ పేజీలో)

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునిపై ఆరోపణల త్రోసివేత

—న్యాయమూర్తి తీర్పు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 3:

కొన్ని లోపాలు అక్రమాలు, వున్నప్పటికీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్దుష్టమైందిగాను, పటిష్ఠమైందిగాను వున్నదని నికరమైం పురోగతి సాధిస్తున్నదని, ఆ విశ్వవిద్యాలయం వ్యవహారాలను పరిశీలించిన న్యాయమూర్తి శ్రీ కె. వి. గోపాలకృష్ణనాయుడు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

ప్రత్యేకంగా శాస్త్రీయ పరిశోధనా రంగంలో ఈ విశ్వ విద్యాలయం పురోగతి చెందుతోందని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఉపాధ్యక్షుడు కులం ప్రాతిపదికపై ఉద్యోగులు యున్నారనీ, తన వర్గానికి చెందిన వారిపట్ల అక్రమమైన అభిమానాన్ని చూపుతున్నారనీ వచ్చిన విమర్శ, విశ్వవిద్యాలయం నుంచి తాము సేకరించిన సమాచారం పట్ల రుజువు కాదని ఆయన పేర్కొన్నారు.

ఇదివరకటి ఉపాధ్యక్షుని కాలంలో జరిగిన నియామకాలను గురించి ఇప్పటి ఉపాధ్యక్షుని కాలంలో జరిగిన నియామకాలను గురించి పరిశీలన జరుపగా, ప్రస్తుత పాలక వర్గంపై అంతటి తీవ్ర విమర్శ చేయవలసిన లేదా కన్పించడం లేదని ఆయన అన్నారు.

న్యాయమూర్తి గోపాలకృష్ణ నాయుడు

(మిగతా 4 వ పేజీలో)

ఎరువులబ్లాక్ మార్కెట్: శాసనసభలో ఘర్షణ

వరంగల్ కాకినాడలలో పట్టుబడ్డ నేరాల విషయమై మంత్రి ఎ. సి. వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాదు, డిసెంబరు 3:

ఎరువుల పంపిణీ, సరఫరా, బ్లాక్ మార్కెట్ చేయడం మున్నగు తత్సంబంధమైన విషయాలే నేడు శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో అధికాంశం వచ్చాయి. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కొన్ని ప్రశ్నలకు ఖచితంగా జవాబులు చెప్పారు. మరి కొన్నింటిని చాకచక్యంగా దాటవేశారు.

శ్రీ ఎన్. మోహన్‌రావు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ వ్యవసాయ మంత్రి "వరంగల్లు జిల్లాలో ప్రభుత్వం ఒక బ్లాక్ మార్కెట్ నేరాన్ని పట్టుకున్నారు" అని చెప్పారు.

ఒక లారీని 31 సంచుల అమ్మోనియం, సల్ఫేటులోను, 58 బస్తాల కాల్షియం అమ్మోనియం నైట్రేట్‌లోను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు.

దీనిపై పోలీసు దర్యాప్తు జరుగుతున్నదని శ్రీ ఏ. సి. చెప్పారు.

ఆ లారీ డ్రైవర్‌ని క్లీనర్‌నీ మొదట అరెస్టు చేసి తర్వాత జామీను మీద విడిచిపుచ్చారని కూడా మంత్రి చెప్పారు.

"లారీలో గల మరొక వ్యక్తి పారిపోయాడు. అప్పటి నుంచి యింకా అతను పరారీలోనే ఉన్నాడు.

"ఈ ఎరువుల మొత్తాన్ని గోదాములో నుంచి మరణించిన వ్యక్తుల పేరుమీద తీసుకోడం జరిగింది."

ఒక సభ్యుడు:—ఐతే ప్రభుత్వం ఎరువులు తీసిన వ్యక్తినే అరెస్టు చేయవచ్చును కదా?

మంత్రి:—అతని జాడ తెలియరావడం లేదు. అందుచేతనే డ్రైవర్‌నీ క్లీనర్‌నీ అరెస్టు చేయడం జరిగింది. నేరస్థుల జాడ అరాతీయడంలో ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నానికీ వెనుదీయదు. సైగా డ్రైవర్ దగ్గర ఉన్న లారీలోని వస్తువుల జాబితా ప్రకారం ఆ బస్తాల్లో జొస్టలు ఉన్నట్లు పేర్కొనబడ్డది.

ఈ కేసును కొన్ని వివరణల నిమిత్తం న్యాయశాఖకు అందజేశాము.

శ్రీ తెన్నేటి:—మంత్రి తమ అసలు సమాధానంలో ఆ బస్తాల్లో ఎరువులు ఉన్నాయని పేర్కొన్నారే?

మంత్రి:— నిజంగా బస్తాల్లో ఎరువులే ఉన్నాయి. కాని డ్రైవర్ పద్దగల జాబితాలో జొస్టలని వ్రాయబడ్డది.

దానిపై తెన్నేటి మంత్రి మొదటనే చెప్పి ఉంటే యీ "గందరగోళం" ఉండనేమో అని అన్నారు.

మంత్రి:—నేను అసలు ప్రశ్నకు జవాబు యిచ్చాను. నేను బాగా చదువనూ, సమాధానం చెప్పనూ గలను. నేను సభ్యులను కోరేదల్లా వారు జాగ్రత్తగా వినాలనే. శ్రీ తెన్నేటి దానిపై మంత్రి నిగ్రహం కోల్పోయే అవసరమేమీ యిందులో లేదన్నారు.

టి. కె. శర్మ — మంత్రిగారు శ్రీ తెన్నేటి అనుబంధ ప్రశ్నకు కోసం తెప్పించుకుని జవాబు చెప్పే ఉండవల్సింది.

మంత్రి — ఇతర సభ్యులకు అర్థంకావాలన్నా వకాల్తా పుచ్చుకోనక్కరలేదు.

శర్మ — నేను ఎవరికీ వకాల్తా పట్టడం లేదు. నేను మంత్రిగారి యీ వ్యాఖ్యానంపై అభ్యంతరం చెబుతున్నాను. ప్రతిపక్షానికి తన హక్కులను లోటి సభ్యుల హక్కులను కాపాడుకునే హక్కు ఉంది.

సభాపతి.— మంత్రి ఒక సభ్యుడు మరొక సభ్యుని తరపున వకాల్తా పుచ్చుకుంటున్నాడు అనడం సరియైనదికాదు.

విశ్వేశ్వరరావు:— మాకు యిందులో జాప్యం ఎలా అయిందో తెలుసుకోవాలని ఉంది. మంత్రిగారు అది వ్యాయ శాఖకు పంపబడిందని చెప్పారు. అది ఎప్పుడు పంపబడ్డదో, ఏ దశలో పంపబడ్డదో పంపబడితే ఏ స్థాయిలో పంపబడ్డదో తెలుసుకొన గోరుతున్నాను.

ముఖ్యమంత్రి:—సభ్యుడు అన్యాపదేశంగా చేసిన ఆరోపణకు నేను గట్టి అభ్యంతరం చెబుతున్నాను. అట్టి ఆరోపణకు యిక్కడ సందర్భంలేదు. సభ్యులకు ఏ దశలో ఈ దర్యాప్తు జరిగినదో తెలుసుకోవాలంటే నేను మంత్రిని యీ విషయమై ప్రశ్నకు లేవు లేదా ఎల్లండి నివేదించమని కోరుతాను.

సభాపతి:— నేను మంత్రిగారు ఈ విషయంలో దర్యాప్తు ఏ దశలో ఎలా ఉన్నదీ సభకు తెలుపమని అడుగుతాను.

వ్యవసాయ మంత్రి శ్రీ నావిలాలు మరో ప్రశ్నకు యిలా చెప్పారు.

కాకినాడ పోలీసు దాడి చేసి, 1912 బస్తాల ధాన్యం, 1159 బస్తాల అమ్మోనియా, 115 బస్తాల సిమెంటు 90 బస్తాల ఎస్‌డిఎస్ ద్రాక్షా రామం. అప్పలు పేటలో తూ. గో జిల్లాలలో పట్టుకున్నారు.

8 కేసులు ఇంత వరకూ దర్యాప్తు నివారణ పూర్తి చేయబడ్డాయి. రెండు కేసులపై విచారణ జరుగుతున్నది. ఏడు కేసులపై దర్యాప్తు సాగుతున్నది.

ఒక సభ్యుడు:— ఏ వృత్తికి యీ చట్టవ్యతిరేకులు చెంది ఉన్నారు ?

సభాపతి:— బ్లాక్ మార్కెటింగ్.

శ్రీ ఎన్. దేవయ్య ప్రశ్నకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రభుత్వం 2¾ కోట్ల రూపాయలను యిచ్చి రైతులు, సాంప్రదాయ ఎరువుల పథకం క్రింద రైతులకు ఎరువుల కొనుగోలు నిమిత్తం స్వల్ప కాలిక అప్పులుగా తీర్చేటట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు.

ఈ సారి పంట కోతల కాలం కాగానే తైచుంగ్ నేటివ్ వరి విత్తనాలు రైతులకు పంపిణీ పెద్ద ఎత్తున చేయబడతాయని, మంత్రి చెప్పారు.

ప్రతి జిల్లాకు యీ విత్తనాల పంపిణీ 'కోటా'గా యివ్వబడుతుందని, ప్రగతిదాయకమైన రైతులకు ముందు ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

అల్లాబాద్ యూనివర్శిటీ వైస్ - ఛాన్సలర్ పదవి శ్రీ ఆర్. కె. నెహ్రూను తొలగిస్తూ హైకోర్టు ఉత్తర్వు

అలహాబాద్, డిసెంబరు 3—అలహాబాద్ విశ్వవిద్యాలయం వైస్—ఛాన్సలర్ పదవినుంచి శ్రీ ఆర్. కె. నెహ్రూను తొలగిస్తూ అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు "క్వోవారంట్ రిట్" జారీచేసి, ఆ పదవి ఖాళీగా వుంచాలని ప్రకటించింది.

శ్రీ ఆర్. కె. నెహ్రూను వైస్—ఛాన్సలర్‌గా నియమిస్తూ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, ఉత్తర ప్రదేశ్ గవర్నర్ అయిన శ్రీ విశ్వనాథదాస్ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఉత్తర ప్రదేశ్ శాసన సభ సభ్యుడు, అలహాబాద్ యూనివర్శిటీ కోర్టు సభ్యుడైన శ్రీ కాశీనాథ నిశ్రా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆమోదిస్తూ అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి పై ఉత్తర్వు జారీ చేసింది.

రేషనింగ్ ఇబ్బందుల నివారణకు కృషి

శాసన పరిషత్తులో ఏ. సి హామీ; ప్రభుత్వంతో సహకరించవలసిందిగా ప్రజలకు సభ్యులకు, విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబర్ 3:

ఆహార సమస్యా పరిష్కారానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంతో హృదయపూర్వకంగా తోడ్పడాలని, మన రాష్ట్రంలో ఈ నాలు ఏర్పడే కొరతను అప్పుడు ధైర్యంగా ఎదుర్కోవచ్చునని, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి యివాళ శాసన పరిషత్తులో వర్షాభావ పరిస్థితిపై జరిగిన రెండు రోజుల చర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

మంత్రి యిలా చెప్పారు : "15 మంది సభ్యులు ఆహార విధానాన్ని గూర్చి మాట్లాడారు.

రేషనింగ్ హైదరాబాద్, సికింద్రాబాద్ విశాఖపట్నంలోను ప్రవేశ పెట్టి నిశ్చయించాము. విశుద్ధవర్తనం ఉంటే యిబ్బంది లేదు. ప్రజలు యిబ్బందులు పడే రోజుల్లో డబ్బు చేసుకుందామన వాళ్లు ఉండటం మనదురదృష్టం.

"ఆహార ధాన్యాల్లో, బియ్యంలో కల్తీ కలుపుతున్నారు. నాణ్యం పరుకు ఎల్లా ఉంచడ మనేది ఆలోచిస్తున్నాము. ఆహార సంస్థ గాని, మనం గాని ఎవరైనా వడ్డీ చెల్లించుకోవాలి."

"ఆహార సంస్థ వల్ల ఒక్క లాభంఉంది. వాళ్లు నాణ్యాన్ని నిలపగలరు. మనం బాధ్యత వారిపై పెట్టవచ్చు. పూర్వం ఒక టోకు వర్తకుడు అది చేస్తే ఎవరిపైన బాధ్యత వెయ్యాలనేది కష్ట మయ్యేది. ఆహార సంస్థను ఈ సేకరణ అప్పగిస్తే మన రాష్ట్రం ఏమవుతుందో అనే భయం ఉంది."

"ఆహార సంస్థవారు మన రాష్ట్రంలో సేకరించినది మన అనుమతి లేనిదే యితర రాష్ట్రాలకు సంపే వీలులేదని పరతులపైనే వారికి అప్పగించాము. దొంగ రవాణా అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము. పరిహద్దు గ్రామాల్లో ప్రజలకు బహుమతులు యిచ్చే మార్గాలు, కంట్రోలు ధరకు సరుకు ఇచ్చే విషయం ఆలోచిస్తున్నాము"

"కొందరు నెలకు, కొందరు వారానికి, కొందరు పదిహేను రోజులకు రేషనింగ్ ధాన్యాలు కొనుక్కోవచ్చు. ఎవరికి ఏ రేషనింగ్ దుకాణంవీలో, వీలైన దుకాణాన్ని నిర్ణయిస్తాము. రేషనింగ్‌లో చాలా యిబ్బందులున్నవని తెలుసు."

"గతానుభవం వల్ల ఆ తప్పులు లేకుండా, ఆ కష్టాలు లేకుండా చూచుకుందాము. "రేషనింగ్ పెట్టాక వారం పది రోజులు కొన్ని యిబ్బందులు ఉండవచ్చు. నెల రోజుల్లో సర్దుబాటు చేసుకుంటాము. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాము. ఆ పనిలో కృషి సఫల మవుతుందని అనుకుంటున్నాను."

——o:o——

హైదరాబాద్, డిసెంబర్ 3 : గ్రామాలలో మంచినీటి సరఫరా పథకాలను అమలు జరపడంకోసం 1964—65 లో అన్ని జిల్లాపరిషత్తులకు 151.74 లక్షల రూపాయలను సంజూరు చేయడం జరిగిందని పంచాయతీరాజ్యశాఖామంత్రి డాక్టర్ ఎం.అర్జీ సరపయ్య నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

సక్రమంగా యుద్ధ విరమణ అమలు

దృఢమైన ఒప్పందం సాధించాలన్నది తాష్కెంట్ చర్చల ప్రథమ లక్ష్యమని ప్రధాని శాస్త్రి వివరణ

బొంబాయి, డిసెంబర్ 3:

అయూబ్ ఖాన్‌కు తనకు మధ్య తాష్కెంట్‌లో సమావేశం ప్రథమ లక్ష్యం యుద్ధ విరమణ సక్రమంగా అమలుకు దృఢమైన ఒప్పందం సాధించడమని ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

భారత్—పాక్ సంబంధాలు జటిలం చేస్తున్న అన్ని సమస్యలపై చర్చలు జరగడానికిముందు ఇది అవసరమైన షరతు అని ఆయన అన్నారు.

"ఈ కారణంగానే భారత్—పాకిస్తాన్‌ల మధ్య సమస్యలన్నింటిని శాంతియుతంగా, సహకార పద్ధతిపై పరిష్కరించడానికిముందు తమ మధ్య జటిలకంటే ఎక్కువ సమావేశాలు జరగడం అవసరమని తాను భావిస్తున్నానని ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి ఇటీవల 'బ్లిట్జ్' వారపత్రిక సంపాదకునికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

"అయూబ్‌ఖాన్‌కు నాకు మధ్య జరిగే చర్చలు ఫలించేందుకై, ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తత, కాల్పులు, యుద్ధవిరమణశ్రేణి ఉల్లంఘనల స్థానంలో సక్రమమైన శాంతియుత వాతావరణం నెలకొనడం అవసరమని నేను భావిస్తున్నాను" అన్నారు శ్రీ శాస్త్రి.

తాష్కెంట్ సమావేశంలో యుద్ధవిరమణ సక్రమంగా అమలుజరిగేంటుకు దృఢమైన ఒప్పందం ఒక్కటే కుదిరినా, అది శాంతిమయంలో అర్థ విజయంగానే తాను భావిస్తానని ఆయన చెప్పారు.

దక్షిణ రైల్వే - విజయవాడ డివిజన్

టెండరు నోటీసు నెం. 103

దిగువ తెలిపిన పనులకు డివిజన్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడ వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వరుస నెం.	పని పేరు	పనియొక్క సుమారు విలువ	వెళ్లించవలసిన ధరావత్తు సొమ్ము
		రు.	రు.
1.	కాకినాడ పోర్టు—హౌసింగ్ ఏరియాస్ మరియు హైడ్రంట్సుతో కాలేజి ఎగా మినేషన్ సిట్ ఏర్పాటు చేయుట.	28,209/—	705/
2.	బిక్కవోలు—ఇరువైపులకు ప్రత్యేకముగా ఒక లూప్‌లైను ఏర్పాటు చేయుట—విజయవాడ డివిజన్.	1,18,602/—	2,965/—
3.	కడియం —డిటో—	1,11,237/—	2,789/—
4.	దెందులూరు — టోకన్‌లెస్ బ్లాక్ సిగ్నలింగుకు ఫీలింగ్ బ్లాక్ ఇన్‌స్ట్రుమెంటును అమర్చుట కొరకు స్టేషనునందు చేయవలసిన మార్పులు, చేర్పులు—విజయవాడ డివిజన్.	15,712/—	393/—
5.	పూళ్ళ —డిటో—	15,191/—	380/—
6.	బాదంపూడి —డిటో—	12,630/—	316/—
7.	నవాబ్‌పాలెం —డిటో—	16,570/—	414/—
8.	ఆప్పనవరం—వెయిటింగ్‌హాలు మరియు క్లోక్ రూము పొడిగించుట మరియు పై తరగతి ప్రయాణికుల వెయిటింగ్‌రూము ఏర్పాటు చేయుట.	37,189/—	930/
9.	విజయవాడడివిజన్(స్లైన్)—విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద రాజమండ్రి స్టేషన్ నుండి కడియం స్టేషన్‌వరకు కంకర కొరత భర్తీచేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 577/12 కి. మీ. నుండి 582/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతికంకరవస్త్రుయిచేయుట.	1,15,068/—	2,877/—
10.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరుసెక్షన్‌మీద రాజమండ్రిస్టేషన్‌నుండి కడియంస్టేషన్‌వరకుకంకరకొరత భర్తీచేయుటకున్ను కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 582/0 కి. మీ. నుండి 587/12 కి.మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతి కంకర వస్త్రుయి చేయుట.	88,536/—	2,213/
11.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద కడియం స్టేషనునుండి ద్వారపూడి స్టేషన్‌వరకు కంకరకొరత భర్తీ చేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 587/12 కి. మీ. నుండి 593/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం.గుండ్రనిగ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	1,13,496/—	2,837/
12.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద కడియం స్టేషనునుండి ద్వారపూడి స్టేషనువరకు కంకరకొరత భర్తీ చేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 593/0 కి.మీ. నుండి 598/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతి కంకర వస్త్రుయి చేయుట.	1,00,308/—	2,508/
13.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద ద్వారపూడినుండి అనపర్తి స్టేషనువరకు కంకరకొరతభర్తీచేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 598/0 కి. మీ. నుండి 602/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతి కంకర వస్త్రుయి చేయుట.	89,496/—	2,237/
14.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద అనపర్తినుండి బిక్కవోలు స్టేషన్‌వరకు కంకరకొరతభర్తీచేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 602/0 కి. మీ. నుండి 607/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతి కంకర వస్త్రుయి చేయుట.	1,02,900/—	2,573/
15.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద అనపర్తి స్టేషనునుండి బిక్కవోలు స్టేషనువరకు కంకరకొరత భర్తీ చేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 607/0 కి. మీ. నుండి 611/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రనిగ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	88,128/—	2,203/
16.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షన్‌మీద బిక్కవోలు స్టేషను నుండి మేడపాడు స్టేషనువరకు కంకరకొరత భర్తీ చేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్ను 611/0 కి. మీ. నుండి 617/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్‌రాతికంకర వస్త్రుయి చేయుట.	1,50,488/—	3,762/
17.	విజయవాడ డివిజన్ (స్లైన్)—విజయవాడ—వాల్తేరుసెక్షనుమీద మేడపాడుస్టేషన్ నుండి సామర్లకోట స్టేషనువరకు కంకరకొరత భర్తీచేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం.కు పెంచుటకున్నూ 617/0 కి. మీ. నుండి 622/0 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	1,24,008/—	3,100/
18.	విజయవాడడివిజన్ (స్లైన్)విజయవాడ—వాల్తేరు సెక్షనుమీద మేడపాడు స్టేషన్ నుండి సామర్లకోట స్టేషనువరకు కంకర కొరత భర్తీచేయుటకున్ను, కంకరవరుపు 8 అం. నుండి 10 అం. పెంచుటకున్నూ 622/0 కి. మీ. నుండి 627/7 కి. మీ. వరకు రైల్వేలైను పొడుగునా 1½ అం. గుండ్రనిగ్రనైట్‌రాతికంకర వస్త్రుయిచేయుట	1,30,656/—	3,266/—
19.	విజయవాడడివిజన్/సామర్లకోట/ కాకినాడ సెక్షన్‌మీద సామర్లకోట గార్డువరం స్టేషనుల మధ్య కంకరకొరత భర్తీ చేయుటకై 1½ అం. గుండ్రని గ్రనైట్ రాతికంకర సి. 390/12 మైలునుండి సి. 396/0 మైలువరకు రైల్వేలైను పొడుగునా వస్త్రుయి చేయుట.	1,38,000/—	3,450/
20.	విజయవాడడివిజన్ / సామర్లకోట/ కాకినాడ సెక్షనుమీద గార్డువరం—కాకినాడ పోర్టు స్టేషన్లమధ్య కంకరకొరత భర్తీచేయుటకై సి. 396/0 మైలునుండి సి. 400/1 మైలు మధ్యగల రైల్వేలైను పొడుగునా 1½ అం. మరియు 1 అం. గుండ్రని గ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	1,37,480/—	3,437/
21.	విజయవాడడివిజన్—కాకినాడపోర్టు స్టేషన్ యార్డ్ రైల్వేలైను పొడుగునా 1½ అం. మరియు 1 అం. గుండ్రని గ్రనైట్ రాతి కంకర వస్త్రుయి చేయుట.	1,77,530/—	4,438/—
22.	విజయవాడ—వాల్తేరు సెక్షన్‌నందలి పూళ్ళ మరియు బాదంపూడి స్టేషన్లమధ్య రాతి కంకరకొరత భర్తీచేయుటకు కంకరవరుపు 8 అం. నుండి 10 అం. పెంచుటకున్ను 319/6 మైలునుండి 329/4 మైలు వరకు 1½ మరియు 1" గుండ్రనిగ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	1,64,220/—	4,106/
23.	విజయవాడ డివిజన్ —బెజవాడ—వాల్తేరు సెక్షన్ (డైరెక్షన్‌లైన్)మీద పిఠాపురం—తుని స్టేషన్లమధ్య కంకరకొరత భర్తీ చేయుటకు మరియు 3.88 మైళ్ళదూరముకంకర వరుపు 8. అం. నుండి 10 అం. వరకు పెంచుటకున్ను 419/7 మైలునుండి 423/4 మైలువరకు రైల్వేలైనుపొడుగునా 1½ అం. గుండ్రని గ్రనైట్ రాతికంకర వస్త్రుయి చేయుట.	1,33,020/—	3,326/

గమనిక:

(1) టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది : 22—12—1965 మ. 3 గం

(2) డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ లేక వీక్ క్యాషియర్, దక్షిణ రైల్వే మద్రాసు వారికి ఎన్వెస్టుమని చెల్లించుటకు ఆఖరు తేది : 23—12—1965 మ. 12 గం.

(3) టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది : 24—12—1965 మ. 3 గం.

(4) టెండర్లు తెరచు తేది : 24—12—1965 మ. 3—30 గం

టెండరు ఫారములు కావలసినవారు (ఇతరులకు మార్చకూడదని) టెండరుఫారం ఖరీదు క్రింద ఒక్కొక్క అయిదురూపాయలు రు 10/—చొప్పున డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడ వారికి గాని లేక యీ రైల్వేమీది మరేస్టేషను మాస్టరుకుగాని చెల్లించి, పొందిన రసీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) దక్షిణరైల్వే, విజయవాడ వారి ఆఫీసునందు దాఖలుపరచి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లను చెల్లించబడిన డబ్బుకు రసీదు పరిష్ఠితంలోను వారికు యివ్వబడును. ఇతర వివరములు టెండరు ఫారము నందు తెలుసుకొనవచ్చును.

ట్రెయినింగ్

నెలకు 120 రు. నుండి 220రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్సుగను, అసిస్టెంట్ స్టేషన్ మాష్టర్లుగను, P. U. C; H. S. C. S.S.L C. and Matric Passed or failed(Boys & Girls) కు శిక్షణ యివ్వబడును. 1రు.ఎం.ఒ. పంపిన ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును.

Principal, B.T. and T.T. College
Brodipet, Guntur- 2 (Regd. By Govt)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

"సెగిలేరుకుడి ఆధునికముగా కట్టిన అనికట్ట అభివృద్ధి పనులు మరియు రాచర్ల, పిడుపర్తి చెరువులు నింపుటకు హెడ్ స్లూయిస్ నిర్మాణము మరియు పస్సలు వాల్ (ప్రస్తావకు పనులు (నిల్వయుండు పనులు) చేయు"

పనులకు రిజిస్టరైన మొదటి తరగతి కంట్రాక్టర్ల నుండి, సూపరింటెండింగు ఇంజినీరు, పి. డబ్ల్యు. డి., అనంతపూరు సర్కిల్ వారిచే, అనంతపూరు నందలి వారి ఆఫీసునందు సీలు వేసిన టెండర్లు 21—12—65వ తేదీ మధ్యాహ్నం 3 గం. వరకు అందుకు నుడబడును.

నిర్ణీత ఫారములు, షెడ్యూళ్లు ఏగైరాలు, అనంతపూరునందలి అనంతపూరు సర్కిల్, సూపరింటెండింగ్ ఇంజినీరు పి. డబ్ల్యు. డి. వారి ఆఫీసు మేనేజరు జారీచేయగలరు. పై ఫారములకై పంపు అభ్యర్థనతో పాటు, యీ క్రింద తెలిపిన విధముగా రెండు ట్రెజరీ చలానాలున్ను, మరియు 1వ తరగతి కంట్రాక్టర్లుగా నమోదైయున్న దాఖలాలున్ను 11—12—65 తేదీ వరకు ఆఫీసు పనిదినములలో, పనివేళలలో మేనేజరువారికి దాఖలు చేయవలెను. పనియార్డర్లు అంగీకరింపబడవు. 1వ తరగతి కంట్రాక్టరుగా నమోదైయున్న దాఖలాలు జతపర్చని అభ్యర్థనలు నిరాకరింపబడును.

(i) షెడ్యూలు ఫారము ఖరీదుకై "P.W.III." అను లెఖ క్రింద లేక "Excutive Engineer (P.W.D.) Minor Irrigation Works Division, Nandyal, Kurnool District" వారి ఖాతాకు రు 15/— (రూపాయలు పదిహేను) చెల్లించి పొందిన చలానా.

(ii) అమ్మకమునకుగాను XII-A-/General Sales Tax" ఖాతాకు 0—30 (సున్నదీ పైసలు మాత్రము) చెల్లించి పొందిన చలానా.

(iii) దరఖాస్తు ధారులకు టెండరు డాక్యుమెంట్ల సెట్టును 13—12—1965 తేదీ నుండి 20—12—1965తేదీ వరకు, రెండు దినములును చేరి, సూపరింటెండింగ్ ఇంజినీరు, పి. డబ్ల్యు. డి., అనంతపూరు సర్కిల్, అనంతపూరు వారి ఆఫీసు మేనేజరుచే పనిదినము అన్నింటిలో ఆఫీసు వేళలందు యివ్వబడును.

(iv) టెండరు డాక్యుమెంటు ఖరీదు యే స్థితిలో కూడా తిరుగు జమ యివ్వబడదు.

(v) టెండరుతో కూడా రు 5,500—(దుమేల ఐదు వందల రూపాయలుమాత్రం) రొకముగా ప్రభుత్వ ట్రెజరీలోగాని,సబ్ ట్రెజరీలోగాని, టెండరు డాక్యుమెంటుకు జతపర్చబడియున్న వివరముల ప్రకారము చెల్లించవలెను. బ్యాంకుల నుండి పంపు కాల్ డిపాజిట్ రశీదులు గాని లేక పేనింగ్స్ సర్టిఫికేట్లు గాని ధరావత్తు డిపాజిటు క్రింద అంగీకరింపబడవు.

(vi) ప్రతి టెండరులోను తగుమైన ఇన్‌కంటాక్సు అధికారిచే జారీచేయబడిన ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటు కూడా పంపవలెను. ఈ సర్టిఫికేటు 6—11—1964 తేదీకి ముందు యివ్వబడినదిగా ఉండకూడదు. ఆట్లు చేయనంతటు, టెండర్లు వెంటనే నిరాకరింపబడును.

(vii) టెండరు ఫారము, కంట్రాక్టు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటువారి స్టాండర్డు ఫీస్‌పర్కు ప్రకారము ఉండగలదు.

ఎం శివరామిరెడ్డి,
సూపరింటెండింగు ఇంజినీరు
అనంతపూరు సర్కిల్, అనంతపూరు

ది అనకాపల్లి ఎలక్ట్రిక్ సప్లయి కార్పొరేషన్ లి., అనకాపల్లి.

నోటీసు

తేది 31—3—1966తో అంతమగు సంవత్సరమునకు ఇంటీయం డివిడెండు చెల్లించుటకు, 1965 డిసెంబరు 15 నుండి 19వ తేదీవరకు రెండు దినములు కలిసి, కంపెనీ షేర్ ట్రాన్సఫర్ పుస్తకములు మూసివేయుండ బడునని యిందుమూలముగా నోటీసు యివ్వడమైనది.

(బోర్డు ఆర్డరు ప్రకారం)
కే ల్ నరసింహారావు
మద్రాస్, 3—12—65. చైర్మన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆక్జిలరీ నర్సు మిడ్‌వైఫ్ ట్రైనింగ్

ప్రకటన

గవర్నమెంట్ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి మచిలీపట్నంలో 1—1—1966 నుండి ప్రారంభమగు ఆక్జిలరీ నర్సు మిడ్‌వైఫ్ ట్రైనింగు కోర్సు నిమిత్తము ఆంధ్రప్రదేశ్‌లోని స్త్రీ అభ్యర్థినుల నుండి15—12—65వ తారీఖు వరకు దరఖాస్తులు తీసికొనబడును.

పై ట్రైనింగు కాలపరిమితి రెండు సంవత్సరములు. సెలెక్టు కాబడిన అభ్యర్థినులకు నెల 1 కి రూ 50. స్టయిఫండ్ యివ్వబడును. పై ట్రైనింగు తెలుగులో బోధింపబడును. అభ్యర్థినులు తమ స్వంత ఖర్చులమీద గవర్నమెంట్ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, మచిలీపట్నం సూపరింటెండెంటు గారి యొద్దుట ఇంటర్వ్యూకు హాజరు కావలసి యుండును. ఇంటర్వ్యూ జరుపు తేదీప్రత్యేకముగ తెలియజేయబడును.

కావలసిన విద్యార్హతలు:

1. 7వ క్లాసు గాని, దానికి సమానమైన పరీక్షగాని ఉత్తీర్ణులై యుండవలెను.
2. వయసు 17 సంవత్సరములకు తక్కువగాని 30 సంవత్సరములకు ఎక్కువగాని 1—1—1966 నాటికి యుండకూడదు.
3. పై ట్రైనింగులోచేరదలచిన అభ్యర్థినులు ఈ క్రింది వివరములు గల ఫారములో దరఖాస్తు పూర్తిచేసి సూపరింటెండెంట్, గవర్నమెంట్ హెడ్ క్వార్టర్సు ఆసుపత్రి, మచిలీపట్నం అడ్రసుకు పంపవలెను. దరఖాస్తులు 15—12—65వ తేదీ వరకు తీసికొనబడును. పై తేదీ తరువాత పంపిన దరఖాస్తులు తీసికొనబడవు.

1. పూర్తి పేరు :—విడి అక్షరములలో
2. వయస్సు, పుట్టిన తేదీ :—
3. విద్యార్హతలు, ఏ భాషలో ఉత్తీర్ణులైనది :
4. నివాస స్థలము :—
5. వివాహమైనదా ? లేదా ? వివాహమై భర్త విహీన యైన పేర్కొనవలెను.
6. పూర్తి చిరునామా :—
6. కులము :—

అభ్యర్థిని సంతకము.

అభ్యర్థినులు తమ దరఖాస్తులో ఈ క్రింద సుదపరిచిన సర్టిఫికేట్లను జతపర్చి పంపవలెను.

1. అసిస్టెంట్ సర్జనుకు తక్కువగాని హోదాగల మెడికల్ ఆఫీసరు నుండి శరీర ఆరోగ్యతను సూచించు సర్టిఫికేట్.
2. గత మూడు సంవత్సరములలో మొదటి పర్యాయము టీకాలు వేయించు కొనిన సర్టిఫికెట్.
3. విద్యార్హతలను సూచించు సర్టిఫికెటు కు నిరూపణము పొందిన వసళ్లు.
4. అభ్యర్థినులు విద్య నభ్యసించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి ప్రవర్తననుతెలుపు సర్టిఫికెటు.
5. స్వంతచిరునామాగల15పైసల కవరు పై చెప్పినవాటితో ఏది తక్కువ అయినను దరఖాస్తులు అంగీకరింపబడవు.

(సం) ఎం పి శర్మ,
యం. బి. బి. యస్., ఎ. ఐ. సి., యస్.,
సూపరింటెండెంట్,
గవర్నమెంట్ హెడ్ క్వార్టర్సు హాస్పిటల్,
మచిలీపట్నం.,

** ఆకాశవాణి **

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8;
మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

ఆదివారం; డిశెంబరు 5

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 లలిత సంగీతం 7.30 అమరవాణి 7.45 సారంగి 8.15 సంకీర్తనం 9.00 బచ్చోం కేలియే 10.00 వర్గం

మ. 12.30 చిత్ర జగత్ 1.00 రంగవల్లి 2.00 ప్రాదేశిక సంగీత్ 2.20 బాల వినోదం 3.00 "చదరంగం"

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 విజయవాడలె 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 దీక్ష 7.30 సమస్యాపూరణం 7.45 సముద్ర సంపదలు 8.15 ఈ మానవ పాట 8.20 నగరవాణి 10.15 తుమ్రీ 10.35 జనగణమన.

హైదరాబాద్ -బి

కడప 265.5 మీ
విశాఖపట్నం 322.6 మీ

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

89.42 మీ

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 8.30 రామనాథపురం కృష్ణన్

మ. 12.30 ఎ వరె 2.10 వాద్యసంగీతం 2.20 ఎ వరె

సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 8.00 చిత్రసీమ 9.30 వయొలిన్ 10.35 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 ప్రాంజలి 7.30 అమరవాణి 7.45 సుబ్బన్న సంగీత్ 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 గాత్ర సంగీతం 1.00 రంగవల్లి 3.00 "చదరంగం"

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 "శరియాళ" 6.05 "శరియాళ" 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 హైదరాబాద్ వరె 7.30 నరణ వినోదిని 7.45 చిత్ర తరంగిణి 8.00 వాద్య బృందం 9.30 సంగీత కచేరీ 10.35జనగణమన.

మద్రాస్ -ఎ

4.16.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.05 జి. ఎస్. శాంత 6.55 అరుల్ వాక్కు 7.00 సంగీత మంజరి 7.15 త. వా. 7.30 చిత్రగానం 8.15 కె. ఆర్. లక్ష్మి 9.15 రూపకం 9.30 సాహిత్యవ్యాసం 10.30 వివిధ భారతి రికి

మ. 12.00 వాద్యగోష్ఠి 12.30 పూర్వకాంతి 1.00 అల్లగ్రామం రామచంద్రన్ 1.40 చిత్రగానం 2.00 త. వా. 2.10 పాపులర్ 3.00 చిత్రగానం 3.35 వాటిక 4.35 తేదియూర్ నారాయణస్వామి

సా. 5.35 వీణ 6.20 మధురగీతం 6.45 రూపకం 7.00 చిత్రగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయ దారులకు 8.00 ఎమ్. ఎస్. రామదాస్ 8.30 వీణ 9.15 సెయిది అరంగం 10.40 డి. కె. పట్టమ్మాల్ 11.15 హిందూస్థానీ సంగీతం 12. జనగణ మన.

మద్రాస్ బి

211.3 మీ

ఉ. 6 30 వందేమాతరం 6.35 ఎ వరె 6.45 ఎ వరె 7.15 మెల్లిసై 7.30 ఎ వరె 8.15 హిందూస్థానీ సంగీతం 8.45 అలవిడువు

మ. 12.30 కీర్తనమాల 1.00పాశ్చాత్య సంగీతం 2.00 "భక్త మార్కండేయ", "ఆదృష్ట చక్రం"

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 ఎమ్. ఎస్. రామదాస్ 7.15 వాద్య సంగీతం 7.30 గీతమాలిక 8.15 సంగీతమంజరి 9.30 పాశ్చాత్యసంగీతం 10.35 జనగణమన.

65 మైళ్ళు వేగంతో రైళ్ళు ప్రయాణించేందుకు చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 2 : ముఖ్యమైన రైళ్ళు గంటకు 65 మైళ్ళ వేగంతో ప్రయాణించేందుకు అనువుగా రైలుపట్టాలను అభివృద్ధి చేయటానికి అన్ని రైల్వేమండలాల చర్యలు తీసుకొంటున్నాయి. రైళ్ళు గంటకు 75 మైళ్ళ వేగంతో ప్రయాణం చేయాలనే లక్ష్యసాధనతో యిది తొలిమెట్టు.

దీనికై ఆ యా మండల అధికార్లు అందుబాటులోవున్న అన్ని పద్ధతులను అనుసరించవలసిందిగా కోరడం జరిగింది. 'మెషర్డ్ షవర్ పాక్' పద్ధతి ఉపయోగిస్తే బాగుంటుందేమో పరిశీలించవలసిందిగాగూడా మండల అధికారులను కోరారు.

వివిధ ప్రాంతాలలో రైలు మార్గాలను పటిష్టం చేయటానికి, దిగువటి చేయికొన్న యంత్రాలను ఉపయోగించగా కలిగిన అనుభవంతో దేశంలోనే ఆ యా యంత్రాల నిర్మాణానికి చర్యలను తీసుకొంటారు.

విభాగమండలాల జనరల్ మేనేజర్లు, ఉత్పత్తి సంస్థ మేనేజర్లు, రైల్వేబోర్డు జరిపిన సంయుక్త సమావేశం నిన్న ఇక్కడ ముగ్గాయింది. ఈ సమావేశంలో లోకోమోటివ్‌ల అభివృద్ధి, కోచ్‌లు, వాగన్లు అభివృద్ధి, రైలుమార్గాల అభివృద్ధి గురించి చర్చించేందుకు దమ కార్యక్రమంలో అధికభాగం నిధులు కేటాయించారు. రైలుప్రయాణికులకు సౌకర్యాలు పెంచేందుకు సమయంతో తగుశ్రద్ధ తీసుకొనటం గురించికూడా చర్చలు జరిపారు.

రైలుప్రయాణాలలో ప్రమాదాల సంఖ్య తగ్గించి, అత్యంత భద్రత చేకూర్చే విషయమై ప్రమాదాల పరిశీలనాసంఘం చేసిన సిఫార్సులను జనరల్ మేనేజర్లు దృష్టిలో ఉంచుకొనాలని యీ సమావేశంలో కోరారు. ప్రమాదాల తగ్గింపుకై భవిష్యత్తులో విశేషంగా కాంక్రీటు స్లీపర్లను ఉపయోగించాలని గూడ కోరారు.

పరిషత్‌కు పరిపాలనా సంస్కరణ సంఘం నివేదిక సమర్పణ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 2—శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు, శ్రీ ఎ. సీతారామరెడ్డి గారలు విన్నపం పరిషత్‌లో అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రిజవాబు సమర్పించి యివ్వాళ ప్రభుత్వం వారు శాసనపరిషత్‌తో పరిపాలనా సంస్కరణ సంఘ నివేదికను పరిషత్ సభ్యులకు అందజేశారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 49

Applications are Invited for undermentioned posts. Age as on 1.1.65 must be within the prescribed age limits but is relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 3rd January, 1966 (17th January, 1966 for applicants from abroad).

Posts at S. Nos. 4, 7, 9 and 11 permanent. Posts at S. Nos. 1, 2, 6, 10, 14, 18, 19 and 20 temporary but likely to continue. Posts at S. Nos. 3, 5, 8, 12, 13, 15, 16 and 17 temporary but likely to continue indefinitely and become permanent eventually.

One post at S. No. 3 reserved for Scheduled Castes and two posts for Scheduled Tribes candidates who alone need apply. Two posts at S. No. 6 and post at S. No. 8 reserved for Scheduled Castes candidates. One post at S. No. 6 reserved for Scheduled Tribes candidates. Posts at S. Nos. 11 and 14 reserved for Scheduled Castes/Tribes candidates. If such suitable candidates are not available, all posts to be treated as unreserved.

1. ONE ASSISTANT DIRECTOR, NATIONAL BUILDINGS ORGANISATION, MINISTRY OF WORKS & HOUSING. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Degree in Mechanical or Electrical Engineering of a recognised University or equivalent.

2. ONE ASSISTANT EXECUTIVE ENGINEER, EXPLORATORY TUBEWELLS ORGANISATION, MINISTRY OF FOOD & AGRICULTURE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical/Electrical Engineering from a recognised University or equivalent. (ii) About two years' experience of workshop practice and operation and maintenance of diesel installations and responsible executive charge.

3. THREE ASSISTANT INSPECTING OFFICERS (STRUCTURAL 1 AND MECHANICAL 2), DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSALS. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 40 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering of a recognised University or equivalent.

4. ONE ASSISTANT AGRICULTURAL ENGINEER, INDIAN INSTITUTE OF SUGARCANE RESEARCH, LUCKNOW, MINISTRY OF FOOD & AGRICULTURE (DEPARTMENT OF FOOD). Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Degree in Agricultural Engineering or Degree in Mechanical Engineering with specialised knowledge of Agricultural Engineering or equivalent qualifications. (ii) About three years' experience of which one year should be in a modern Engineering Workshop and two years in production or maintenance of imported agricultural machinery.

5. ONE INSPECTOR OF FACTORIES, LABOUR DEPARTMENT, GOVERNMENT OF PONDICHERRY. Pay Rs. 300—25—650. Age 30 years and below. Qualifications essential (i) Degree/Diploma in Mechanical or Electrical Engineering of a recognised University or equivalent. (ii) For Diploma holders only about three years' experience in a workshop or factory of repute.

6. FOUR JUNIOR TECHNICAL OFFICERS, NATIONAL BUILDINGS ORGANISATION, MINISTRY OF WORKS & HOUSING. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: Degree in Chemical Engineering or Ceramics or Master's degree in Chemistry or Organic Chemistry of a recognised University or equivalent.

7. ONE LECTURER IN THE DEPARTMENT OF CHEMISTRY, FUEL & METALLURGY, INDIAN SCHOOL OF MINES, DHANBAD. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) M.Sc. in Applied Chemistry/Chemical Technology or M.Sc. in Organic Chemistry of a recognised University or equivalent. (ii) About three years' experience in teaching in degree level institutions/research/industry.

8. ONE ASSISTANT INSPECTING OFFICER (MET. CHEM.), DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSALS, DEPARTMENT OF SUPPLY & TECHNICAL DEVELOPMENT, NEW DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential: M.Sc. degree in Chemistry of a recognised University or equivalent.

9. ONE PLANT CHEMIST, CENTRAL OFFICE, BOTANICAL SURVEY OF INDIA. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) At least second class M.Sc. degree in Organic Chemistry or Chemistry with specialisation in Organic Chemistry or equivalent. (ii) Experience of research in plant products and chemical surveys of plant products as evidenced by published papers.

10. TWO ASSISTANT DIRECTORS [ONE EACH FOR (a) PLASTICS AND (b) STRUCTURAL CLAY PRODUCTS], NATIONAL BUILDINGS ORGANISATION, MINISTRY OF WORKS & HOUSING. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential: Post (a) Degree in Chemical Engineering or Master's degree in Organic Chemistry; Post (b) Degree in Ceramics or Chemical Engineering or Master's degree in Chemistry.

11. ONE MASTER IN PHYSICS, RASHTRIYA INDIAN MILITARY COLLEGE, DEHRA DUN, MINISTRY OF DEFENCE. Pay Rs. 325—15—475—EB—25—500—30—680. Age 35 years and below. Qualifications essential (i) First or second class M.Sc. degree in Physics or equivalent. (ii) Degree or Diploma in teaching. OR About three years' teaching experience in a recognised School/College.

12. ONE PHYSICAL DIRECTOR IN THE TAGORE ARTS COLLEGE, PONDICHERRY. Pay Rs. 300—15—450—25—500. Age 30 years and below. Qualifications essential (i) Degree of a recognised University or equivalent. (ii) Degree or Diploma in Physical Education.

13. ONE LECTURER IN MANIPURI, WOMEN'S COLLEGE, IMPHAL, GOVERNMENT OF MANIPUR. Those who have already applied in response to previous advertisement for the same post (item No.

ఏజంట్లు కావలెను

మా కార్పెట్లు, మరియు బెడ్‌షీట్లు కమిషన్ పద్ధతిపై అమ్ముటకు యోజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయండి: Muthukuma, Textiles, Bhavani, (S. India).

వైద్యము

ఎన్న మొండి వ్యాధులకు— కడుపునొప్పి, తలనొప్పి, వక్షవాతములకు— ఉత్తరం చికిత్స పొందండి. నాడీపరీక్షలో వ్యాధిని నిర్ణయిస్తారు. వ్రాయండి: యోగా ప్రడక్ట్స్ 6-2-961, క్షేత్రబాబ్, హైదరాబాద్-4

ఏజెంట్లు కావలెను

మా కార్పులు మరియు సిల్కు వస్త్రములకు ఆర్డర్లు బుక్ చేయండి. కాంపిల్సు ఉచితము. వివరములకు వ్రాయండి: Bharat Knitting Works, Ludhiana.

కావలెను

ప్రఖ్యాతగాంచిన హెర్బ్స్ బ్రయిస్ టీ అమ్ముటకు డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులు మరియు సేల్స్‌మెన్‌లు కావలయును. ధరావతు కట్టగల వారు—వివరములలో ఈ క్రింది అడ్రసుకు అర్జీలు చేయండి.

Ramsees Teas (India) Pvt Ltd, D. T. Rao Lane, Vijayawada-2.

మెషినరి

5.H. P. కిర్లోస్కర్, పెట్టర్ ఇంజన్లకు ఉపయోగపడు క్రాంక్ షాఫ్ట్ మరియు కన్నెక్టింగ్‌రాడ్—ఇండియాలోతయారుకాబడినది. మరియు దిగుమతి కాబడిన రకాలు దొరకును. వివరములకు సంప్రదించండి.

పా ఇంజనీరింగ్ కో., 334/1, తంబుచెట్టి వీధి, మద్రాసు—1.

విజ్ఞప్తి

శ్రీ చెబ్రోలు భానుమూర్తిగారి 81వ జన్మదినోత్సవసందర్భమున సన్మానసంచిక ప్రచురించబడును. వారి విద్యార్థులు, బంధువులు, మిత్రులు, గౌరవాభిమానులు వివిధ వివరములను, సందేశము, తెలుగు, ఇంగ్లీషులో రచనలు తేది 15—12—65 లోపుగా పంపవలె ప్రార్థన.

కె. ఎస్. రామ, ఎం. ఏ.
(శ్రీ వి. భానుమూర్తిగారి సన్మానసంఘము)
లెక్చరర్, W.G.B కాలేజి, భీమవరం, పశ్చిమగోదావరి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కొండపల్లి నోటీసు

ఈ దిగువ ఉదహరించబడిన పాత లుంగుల ముక్కల విక్రయమునకు స్టేటు ఫర్నిచరు, కాకినాడవారి తే 27—12—65 తేదీ మధ్యాహ్నము 3 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడును. ఈ పాత లుంగుల ముక్కలన్నియు పార్టు వారీగా వేలం అవరణయందున్నవి, స్టేటు గిడ్డంగులందును కలవు.

పై పాతలుంగులు బరువు సుమారు 72 మెట్రిక్కు టన్నులు యుండును.

(ఎ) యం. యస్. రేకులు (పాతవి మరియు ఉపయోగపడనివి.)
(బి) యం. యస్. యూంగిల్స్ (పాతవి మరియు ఉపయోగపడనివి)
(సి) యం. యస్. పూచలు మరియు రేకు ముక్కలు (పాతవి మరియు పనికిరానివి)
(డి) యం. యస్. పాటూనులు (పాతవి మరియు పనికిరానివి.)

టెంటరు నోటీసు ఫారములు షరతులు ప్రతులను రు 2—04 పై (వాపసు చేయబడును) లొక్కంగా చెల్లించి 24—12—65 తేదీ 3 గం.ల వరకు పొందవచ్చును.

కేప్టెన్ యం సత్యానందం,
స్టేటుపోర్టు ఆఫీసరు.

దక్షిణ రైల్వే

ప్రకటన

మద్రాసు ప్రాంతములోని కొరుకుపేట మరియు వ్యాసరపాడి మధ్య క్రొత్తగా బ్రాడ్‌గేజి గూడ్స్ టెర్మినల్ ప్రారంభము.

కొన్ని రకములైన గూడ్సు ఎగుమతి, దిగుమతి రవాణా పనులకై 15—12—1965 తేదీ నుండి కొరుకుపేట మరియు వ్యాసర్‌పాడి మధ్య క్రొత్తగా బ్రాడ్‌గేజి గూడ్సు టెర్మినల్ ఒకటి అదనముగా ప్రారంభింపబడును. ఈ క్రొత్త గూడ్సు టెర్మినల్‌వద్ద మూతలేని వాగనుల రవాణా మాను, ఉక్కు మరియు ఇనుము, కలప, వంటచెరుకు, వంటబొగ్గు, ప్రభుత్వ బొగ్గు, (మద్రాస్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డునకు చెందనది) యంత్ర సామగ్రులు మరియు ఇతర వాగను బరువులు, క్రేన్‌కన్ సైనుమెంట్లకు సంబంధించిన ఎగుమతి, దిగుమతి పనులు జరుపబడును.

2. ఈ క్రొత్త బ్రాడ్‌గేజి గూడ్సు టెర్మినల్ యొక్క పేరు, సాంకేతికపు అక్షరములు ఈ క్రింది విధముగా వుండును.

పేరు	సాంకేతికపు అక్షరములు
కొరుకుపేట గూడ్సు	KOKG

3. తేది 15—12—1965 నుండి మద్రాసు సిటీ యేరియాలోని మూడు బ్రాడ్‌గేజి గూడ్సు షెడ్లు — అవగా సాల్టుకొటార్సు, రాయపురము మరియు కొరుకుపేట గూడ్సుషెడు జరుపబడు గూడ్సు లాకపాకల వివరములు తెలుసుకొనగోరువారు మద్రాసునందలి టిక్కెట్ రైట్సే, డివిజనలో సూపరింటెండెంటువారి నుండి గాని లేక పైన తెల్పిన గూడ్సుషెడ్లు నుండి గాని తెలుసుకొనవచ్చును.

4. కొరుకుపేట గూడ్సునందు పనిచేయు వేళల వివరములు.

1. వాగన్ల ఎగుమతి దిగుమతి పనులు ఉ. 7—00 గ. నుండి రాత్రి 8—00 గం. వరకు
2. ఎగుమతి వరకులను అంగీకరించువేళలు ఉ. 8—00 గం. నుండి సా. 6—00 గం. వరకు
3. గూడ్సు డెలివరీ చేయువేళలు
(ఆదివారములు మినహా) ఉ. 8—00 గం. నుండి రాత్రి 8—00 గం. వరకు
—డిటో— ఆదివారములందు ఉ. 7—00 గం. నుండి సా. 2—00 గం. వరకు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

ఉదయము మరియు సాయంకాలము

పశ్చిమ గోదావరిలో మూడవ పంటపంట నష్టం

జిల్లా పరిషత్తు అధ్యక్షుని ప్రకటన: వెంటనే చౌకదుకాణాలు పెట్టాలని విజ్ఞప్తి

ఏలూరు, డిసెంబరు 2: ఆహార ధాన్యం ఉత్పత్తిలో మిగులు జిల్లాగా పేరుపొందిన పశ్చిమ గోదావరిజిల్లాలో వరుసగా మూడవ భాగంలో కరువు పరిస్థితి ఏర్పడుచున్నది, ఈ ప్రాంతంలో వెంటనే ఈ దుస్థితి నుండి ప్రజలను తప్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరావు రాష్ట్ర మంత్రులు పరిషత్తు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ సంవత్సరంలో పశ్చిమం ఏలూరు ఈ జిల్లాలో చింతలపూడి, కొవ్వూరు, పోలవరం, తాలూకాలు, తాడేపల్లిగూడెం, పోలూరు తాలూకాలలో వరుసగా మూడవ భాగంలో అన్ని పంటలూ పూర్తిగా దెబ్బతిన్నాయి. వరి, జొన్న మొదలైనవే గాక, కంది, వేరుశనగ మొదలైనవి కూడా పూర్తిగా పోయినవి. జొన్న కంకి వేయకుండానే ఎండి పోయింది. వేరు శనగకాయ పప్పు లేనందున భూమిలోనే ఉండిపోయింది. చెరకుగం కూలి క్రింద యిస్తామన్నా త్రవ్వేవారులేరు. చెరువు నీరు ఎండి పోవటం వలన, అనేక గ్రామాలలో మనుష్యులకూ, పశువులకూ, సంచినీటికి కూడ కొలది కాలంలో కరువువచ్చే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంలో వెంటనే చర్య తీసుకొని చెరువు గర్భాలలోనూ, యితర అనువైనచోట్ల బావులు త్రవ్వనిదే ప్రజలు మొత్తంగా గ్రామాలను వదిలి వలస వెళ్ళ వలసిన పరిస్థితి ఏర్పడ గలదు.

పులిమీద పుట్ర అన్నట్లు, ప్రభుత్వం వారి పంచవర్షపరమ రసాయనిక ఎరువులను ఆహార పంటలకు మాత్రమే యివ్వాలని విధానం ఏర్పరచటం వలన ఈ ప్రాంతంలో పొగాకు రైతులకు మరీ చిక్కు, మనుష్య ఏర్పడింది. ఈ పథకం వారు పొగతోటలు వేయకముందే రూపొందించి ఉంటే, తోటలు వేసి ఉండేవారుగారు. పొగాకు రసాయనిక ఎరువు లేనిదే పండదు. పెద్ద పెట్టుబడితో వేసిన ఈ పంట కూడా పోయేటట్లయితే రైతులు, ఆహార ధాన్యం కొనుక్కుందామన్నా ధనం లేక కొనుక్కోలేనిస్థితి ఏర్పడుతుంది. కనుక ఈ సంవత్సరానికైనా ప్రభుత్వం ఈ విషయం మెట్ట ప్రాంతం రైతులకు సంబంధించినంత వరకూ పునరాలోచించవలసిన అవసరముంది. ఈ విధానం వలన, ఎరువుల చీకటి బజారుకు ప్రోత్సాహం లభించే ప్రమాదమున్నది.

ఈ మధ్య చింతలపూడి తాలూకాలో పర్యటించినప్పుడు ప్రజలు కొందరు తిండి లేక రేకు దుంపలనే వాటిని తింటున్నారని తెలిసింది.

ఈ ప్రాంతంలో వెంటనే ప్రభుత్వం పెద్ద గ్రామాలలోనైనా బీద ప్రజలు నివసించే ప్రాంతంలో చౌక విద్యుత్తు దుకాణాలు స్థాపించడం, పప్పులు, ప్రభుత్వం వారి కీరు వలసిన రుణములు, బకాయిలు మరియు పిలువదల, సూతులు త్రవ్వేందుకు సమితి కాక డ్రిల్లింగు సెట్టు ఏర్పాటు మొదలైన చర్యలు తీసికొనాలి అన్నారు.

మెట్ట ప్రాంతం అంతా ఈ విధంగా దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినా డెల్టా ప్రాంతంలో మాత్రం ఈ సంవత్సరం పంటలు పుష్కలంగా పండినవని, ఎకరానికి 20 బస్తాల నుండి 30 బస్తాల వరకూ పంట పండేదని, అధ్యక్షులు అన్నారు.

ఎన్. టి. రామారావు బృందానికి కృతజ్ఞత

భద్రణ నిధి సహాయార్థం ఈ నెల 28వ తేదీన భీమవరంలో జరిగిన ప్రజల్చిన లక్ష రూపాయలకు పైగా భద్రణ నిధికి వసూలు చేయుటలో తోడ్పడిన నిధి కళాకారులు శ్రీ ఎన్. టి. రామారావు, వారి బృందానికి, ఈ విషయంలో సహకరించిన అధికారులు, అధికారులకు, సమితుల అధ్యక్షులూ పరిషత్తు అధ్యక్షులు కృతజ్ఞత తెలిపారు. భక్తులు లేస్తున తరువాత, ఈ సందర్భంలో సహాయాన మొత్తం, బంగారు వరాలు గాక అక్షా పదివేలకు మించమన్నవే అశాభావం కూడా అధ్యక్షులు వెల్లడించారు. (స్వ. వి)

50 బస్తాల ఎరువులు అపహరణ

ఏలూరు, డిసెంబరు 2: పశ్చిమగోదావరి జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ వారు గుండుగొలను గ్రామంలో ఒక స్టోరేజు ఆపామి గోదాములో నిల్వ చేసిన రసాయనిక ఎరువుల బస్తాల నుండి, బస్తాల వెట్టుకు వెలుపలి భాగంలోనూ, పై భాగంలోనూ ఉన్న ఎరువుల బస్తాలన్నింటి నుంచి, సగం బస్తాకోసుగా ఎరువు అపహరింప బడింది. సుమారు 50 బస్తాల ఎరువు ఈ విధంగా అపహరింపబడి ఉంటుందని తెలుస్తోంది. గోదాములకు వేసిన తాళము వేసిపెట్టగానే ఉండగా ఈ పని జరిగిందని ఫెడరేషన్ వారు పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. (స్వ.వి)

ఎగువసీలేరు ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమం

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 2: పశ్చిమ సీలేరు ప్రాజెక్టు, కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి ఉద్దేశించిన యంత్రాలు పాకిస్థాన్ ప్రభుత్వం తన నిర్బంధంలో ఉంచిన విషయంపై ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభలో నిన్న ప్రకటించారు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమం అనుకున్న విధంగా జరగేటట్లు చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు.

శ్రీ ఎన్. ప్రభాకరాచారి, శ్రీ వి.జి. అచి వారాయణరెడ్డిల వాయిదా తీర్మానాలకి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఎగువసీలేరు ప్రాజెక్టుకు అవసరమైన యంత్రాలు, విద్యుత్తుకు, భాగాలు, కొత్తగూడెం విద్యుత్ కర్మాగారం భవనానికి అవసరమైన "ఫ్రిబ్రికేటెడ్ స్టీల్", "పరికరాలు", "గర్డర్ అండ్ కాలమ్" నౌకలో బయలుదేరి మొదట సూరాజ్ కాల్వలో అవసరమవని, ఆ తర్వాత ఆ నౌక కరాచీ చేరాక, పాకిస్థాన్ ప్రభుత్వం వాటిని తన అదీనంలో ఉంచుకున్నదని వివరించారు.

కొత్తగూడెం విద్యుదుత్పత్తి కర్మాగారానికి కావలసిన "ఫ్రిబ్రికేటెడ్ స్టీల్" విషయంలో నాగార్జునసాగర్ వర్క్‌షాప్‌ద్వారా కొంత, ఆర్.సి.సి.లో కొంత సేకరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయబడినవని ఆయన తెలిపారు.

అయితే ఎగువ సీలేరుకు సంబంధించి వంతువరకు కొన్ని భాగాలను ప్రభుత్వం దిగుమతి చేసుకొనవలసి ఉందని, మళ్లీ వాటిని ఉత్పత్తి చేయవలసిందిగా ఉత్పత్తిదారులను ప్రభుత్వం కోరిందని, వాటిని మళ్లీ తయారుచేసేందుకు కనీసం పదినెలలు పట్టవచ్చునని ఆయన చెప్పారు. మన విజ్ఞప్తిని ఉత్పత్తిదారులు అంగీకరించినట్లయితే, మొత్తం మీద జరిగే జాప్యం రెండు నెలలు మాత్రమే వని, కాకపోతే ఇంకా ఆలస్యం కావచ్చునని ఆయన వివరించారు.

రక్షణావసరాలకు బంగారం వినియోగం

ఆంధ్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్బోధ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 2—"శతాబ్దాలుగా, బంగారం విలువైన లోహంగా ఉంటున్నది. మన పురాణాలలోనూ, ఇతర దేశాల ఉద్గ్రంథాలలోనూ, లోహ ప్రసక్తి అపరమైన నన్నుడల్లా, బంగారానికి గర్వకారణమైన స్థానం యివ్వటం జరిగింది. పూర్వకాలంలో, పాలకులకు ధనిక స్వాములకు, బంగారం చిహ్నంగా ఉండేది. కొంతవరకూ, వస్తు మార్పిడికి, వాణిజ్యానికి సాధనంగా కూడా వినియోగపడేది. ఈనాడు కూడా బంగారానికి, అదే విలువ గౌరవం ఉన్నాయి." అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 'ఆంధ్ర ప్రదేశ్' మాస పత్రికలో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

"కొద్ది శతాబ్దాల క్రిందటివరకూ, తూర్పు దేశాలలో బహుశా మన దేశంలోనే బంగారం పుష్కలంగా వుండేది. నిజానికి, ఈ బంగారంవల్లనే, గతంలో, మన దేశంపై చెక్కు విదేశీ దండయాత్రలు సంభవించాయి. కాలక్రమేణ, ప్రపంచంలోని కొన్ని ఇతర ప్రాంతాలలో కూడా ఈ లోహం ఉన్నట్లు కనుగొనటం జరిగింది. అన్నారాయన.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ వ్యాసంలో ఇంకా ఇలా అన్నారు: "విదేశాలలో, వాణిజ్యానికీ, వ్యాపారానికీ బంగారం ఎక్కువగా వినియోగింపబడేది. తత్ఫలితంగా ఆ దేశాలు పారిశ్రామికంగా భాగ్యవంతం కావటం, మన దేశాన్ని బహ్వరాభ్యుదయాలో మించి పోవటం జరిగింది. కొంతకాలానికి, బంగారానికి అంతర్జాతీయంగా వాణిజ్యానికీ, వర్తకానికీ గొప్ప విలువ ఏర్పడింది."

"1821 లో, బ్రిటన్‌లో మొదటి సారిగా, డబ్బుకు బంగారం హామీగా పెట్టే పద్ధతిని అమలు చేయటం జరిగింది. అంతకు పూర్వం, కొన్ని దేశాలలో తప్ప, మిగతా అన్ని చోట్ల, ధనరూపమైన లావాదేవీలకు వెండి ప్రధానంగా వినియోగింపబడుతూ వుండేది. కాని, ఇతర రూపాల్లో వుండే డబ్బును సమన్వయం యింపటానికీ, సర్దుబాట్లు చేయటానికి బంగారమే ఏకైక లోహంగా ఎన్నడూ వినియోగింపబడలేదు. 1880 లోనే, ఐరోపా లోని కొన్ని దేశాలలోనూ, అమెరికాలోనూ, డబ్బుకు హామీగా బంగారాన్ని పెట్టే పద్ధతి అమలులోనికి వచ్చింది."

"గత శతాబ్దం ఆఖరులో, భారతదేశంలో ఈ పద్ధతి అమలులోకి వచ్చింది. మొదటి ప్రపంచ యుద్ధం ఆఖరివరకూ, ఈ పద్ధతి చాలా గొప్ప చరిత్ర వుండేది. 1928 నాటికి, బ్రిటన్‌లోనూ, ఆ దేశపు వలసల్లోనూ, అమెరికాలోనూ ప్రధానంగా, ఈ పద్ధతి బాగా పాతుకుపోయింది. బ్రిటన్ స్టెర్లింగ్ ప్రాంతంగానూ, అమెరికా డాలర్ ప్రాంతంగానూ గుర్తింపులోకి వచ్చింది."

"ధనరూపమైన లావాదేవీలలో, బంగారాన్ని హామీగా పెట్టే పద్ధతిలో ఉన్న క్లిష్టతల్ని అంశాలను వివరించి చెప్పటం అనవసరం. అన్ని రంగాలలోనూ, అత్యంత అభివృద్ధి సాధించిన అమెరికా, బ్రిటన్ తదితర పశ్చిమ దేశాలు, ఇతర దేశాలకు వస్తువులు చేసే పద్దులకు మాత్రమే బంగారం రూపంలో చెల్లింపు కోరుతున్నవి."

"చారిత్రక, తదితర కారణాలవల్ల, మన దేశంలో వాణిజ్యవ్యవహారాలకు బంగారం ఎక్కువగా వినియోగింపబడలేదు. ఆభరణాలు, అలంకరణకోసం, బంగారాన్ని ఉపయోగించటం మన ప్రజల అలవాటుగా ఉంటున్నది. మన దేశంలో వున్న మొత్తం బంగారం, అమెరికాలోని నాక్స్‌కోటలో వున్న బంగారం కన్న ఎక్కువ అని, కొంతకాలం క్రితం ఒక ఆర్థిక శాస్త్రవేత్త చెప్పారు. ఈ అంచనా సరైనదయినా కాకపోయినా, మన దేశ ప్రజల వద్ద పెద్ద మొత్తంలో బంగారం ఉన్నదని నిర్వివాదాంశం."

"మనదేశం స్వయం సమృద్ధం, స్వయం శక్తివంతం కావటానికి రెండు దశాబ్దాలు పట్టవచ్చును. అప్పటికి బంగారం పనులు పూర్తిగా నిరర్థకమయినప్పుడే, వినియోగించవచ్చుగదే సాధ్యమవుతుంది"

"అందువల్ల, గతంలో ప్రజలు బంగారాన్ని గురించి ఎలాంటి అభిప్రాయాలున్నా, ప్రజలు బంగారం విషయంలో ప్రధానమైన దృష్టిని మార్చుకొని, తమ పిల్లల్ని తమ వర్తమానం నిజమైన ఉపయోగాన్ని గుర్తించాలి."

"మన రక్షణను పటిష్టం చేసుకోవటానికి అత్యవసరమైన పనికి మూలధన సమకూర్చటానికి బంగారం కూలి, మన రక్షణను పటిష్టం చేసుకోవటానికి, శత్రువు మన దేశంలో కాంతిని, ప్రశాంతిని చెదగొట్టటం ప్రమాదం ఉంది. అందువల్ల మన శక్తిమేర వనరులు నాలుగా చేయటానికి పిలుపునిస్తున్నాను."

"మన దేశపు స్త్రీలు, సిరిసంపదలత్యాగానికీ, దేశభక్తికీ, స్వార్థత్యాగానికీ, ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నవారు. అదే స్థితి పురుషులకు, ఖరీదైన నగలు ధరించటం తప్పు. హేయమైనది, అవసరంగా కాదు. అందువల్ల వారు తమ నగలను, బంగారపు బాండ్లలో పదుపు పెట్టటం సులభతర పద్ధతవుతున్నది."

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిసెంబర్ 3: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	100—138
5. కందులు	90—92
6. ఎర్రకందులు (చిన్నవి)	80—82
7. పెసలు	90—93
8. మినుములు	75—83
9. అంకలు	
10. శనగలు	145—155
11. ఉలవలు	65—68
12. శెనగలు	42—55
13. మిర్చి	260—340
14. చింతపండు	135—245
15. ఉల్లిగడ్డ	26—33
16. గోధుమలు	130—140
17. ఎర్ర గోధుమలు	105—110
18. పుక్క గోధుమలు	115—120
19. కుసుమలు	103—106
20. నువ్వులు	170—205
21. ఇతాత పిలుకు చిన్నది.	130—134
22. ఇతాతపిలుకు పెద్దది	160—163
23. ఆముదాలు	100—105
24. ప్రత్తి గింజలు	68—71
25. మంచిమాగి	
26. పెద్ద కందిపప్పు	124—128
27. చిన్న కంది పప్పు	110—118
28. మినుపప్పు	95—103
29. పెసరపప్పు	110—119
30. శనిపప్పు	
31. పిరుపుపప్పు	100—122
32. అంపపప్పు	
33. ధనియాలు	160—185
34. ఇలాతకాయ	105—115

వెండి మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 3: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్దియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ బాక్సు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 307—00
2. వెండి 10 గ్రాములు రు. 3—12

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిసెంబర్ 3:

వెండి కిలోగ్రాం	రు. 317—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—20

వేరుశనగగూనె

మద్రాసు గిడ్డంగివద్ద విశ్వరంగా 100కిలో గ్రాములు రెడి	రు. 340—00

వేరుశనగకాయలు

బోల్డు	80 కిలోగ్రాములు
సుపీరియర్ కోడై పటాణి	రు. 125—00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు. 230—00

కొబ్బరి నూనె

కోచిన్ ఎం. ఎఫ్	రు. 94—50
ఆలాన్	రు. 93—50
రాజా	రు. 93—50

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా	రు. 38—25

రవి గ్లిజరిన్ సోప్

మీ మేనిఛాయను, అందమును పెంపొందించుటకు, మీ శరీరమును ముఖ్యముగా మెడికాలలో మృదుత్వముగా నుంచుటకు రవి గ్లిజరిన్ సోపునే వాడండి. ఇసిపాలకై ...ను వాడుగనిది. నల్లని నిజెంట్లు కావాలెను

ది న్యూ స్టార్ & కో.,
మద్రాసు - 21
ఫోన్ . 51662

Swastik

గోల్డన్ బిక్స్ & టైల్స్ కంపెనీ

నెం. 1 ఎల్లుగడ్డ, మద్రాసు-49
ఫోన్: 61646

మీవద్ద నీడ్డుగుగల్సిన స్టాకుండి నెం. 1 ఎల్లుగడ్డ, పై కప్పు సీలింగ్ పెంకులు అమ్మబడునవి.

పిల్లలకు యిష్టపడు రేట్లు:—
పైకప్పు పెంకులు... 1000 కు రు 185
(4% పెంకులు పగుళ్ళు పోర్తి పైకప్పబడును)
చెన్నపట్టి పెంకులు ... 1000 కు రు 70
సీలింగు పెంకులు ...1000 కు రు 230
ఆర్డరుతో డబ్బు ముందుగా పంపవలెను.
ఆర్డరు అందగానే పెంకులు పంపెదము.
గమనిక: 1 వ క్లాసు రూఫింగ్ పెంకులు యెన్నికావలసినా దెలిపి కేటాయిస్తాం

జమ్మివారి లివర్‌కూర్ పిల్లల లివర్, స్ప్లీనస్ వ్యాధులకు

సలహాలు యిచ్చుటకు నేలవారి మకాములు

స్థలము	తేదీ & వేళలు	అడ్రసు
నెల్లూరు	6 ఉ. 9 నుండి 12	అమరా హోటల్, గ్రాండ్ రోడ్.
తెనాలి	12 —డిటో—	శ్యామలాదేవి థియేటర్.
చీరాల	13 —డిటో—	రామమందిర్ లాడ్జ్, ఇర్విన్‌పేట్ రోడ్లు.
గుంటూరు	14 —డిటో—	హెచ్. ఎం. మజీద్ స్ట్రీట్, కొత్తపేట.
విజయవాడ	15 ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 6	సూర్యరావు రోడ్, లాడ్జింగ్ హౌస్, గవర్నరుపేట.
రాజమండ్రి	16 ఉ. 9 నుండి 12 సా. 3 నుండి 6	హెచ్. కృష్ణారావు అండ్ కంపెనీ, కోటిపేట.
మచిలీపట్నం	28 ఉ. 9 నుండి 12	వ్యాపారి లాడ్జ్, లాడ్జింగ్ అండ్ బోర్డింగ్.
ఒంగోలు	29 —డిటో—	హెచ్. గోపాలరావు ప్రదర్శిని, మున్సిపల్ ఆఫీసు ఎదుట, పిల్లలకు రోడ్.
చిత్తూరు	30 ఉ. 9 నుండి 12	పోలీసులకు అప్పు, కైరోడ్.
తిరుపతి	30 సా. 3 నుండి 5	డాక్టర్ ఆర్. గోపాల్, 28, గజేంద్ర మంటపం వీధి.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

"మహేంద్ర నివాస్"
వివేక్ సిగర్, మునీ. రాజాబాబ్ పి ఓ.
చిక్కడపల్లి, హైదరాబాద్-20 (ఎ.పి.)



MMGI రూ 1,20,000ల క్లెయిములను, అగ్ని ప్రమాదం కల్గిన 15 రోజులలోపుగానే చెల్లించారు

ఏదైనా ప్రమాదం కల్గినప్పుడు అతి శీఘ్రకాలంలో తమ క్లెయిము పొందుచెల్లింప బడాలని వీమాదారుడు తొందరపడతాడు. ఎంతమాత్రం ఆలస్యమైనాసరే అతడి వ్యాపారము సాగదు.

MMGI నేడు భారతదేశంలో అతి త్వరగా అభివృద్ధి పొందుతున్న ఇన్సూరెన్స్ కంపెనీ అయింది అంటే సకాలంలో వీడు అన్ని క్లెయిములను తీర్చు వేస్తారని తాము ప్రత్యక్షంగా చేసిన పరిశీలనా కారణాలు దృఢనమ్మకమే కారణము.



మద్రాసు మోటార్ & జనరల్ అన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ 52 పీటర్స్ రోడ్డు, మద్రాసు-14

అపీసులు: బెంగుళూరు • కోయంబత్తూరు • కొచ్చిన్ • కర్నూలు • కోయంబట్టూరు • కొచ్చిన్ • కరీంనగర్ • గుంటూరు • హుబ్లి • మధురై • మంగళూరు • నెల్లూరు • సేలం • కేంద్రాపాడు • తిరువిశాఖపట్నం • తిరువల్లూరు • త్రివేంద్రమ్ • వెల్లూరు • విజయవాడ • విశాఖపట్టణము

INT-MMGI-1563

గంటల పంచాంగము

శ్రీ విశ్వావసునామసంవత్సరం మార్గశిర శు॥ ఏకాదశి
1965 సం. డిశంబరు 4 శనివారం
తిథి ఏకాదశి : రా. 12—10 ; రేవతి రా. 10—45 ; సూర్యోదయం : ఉ. 9—59 మొదలు. 11—41 వరకు

1965 సం. డిశంబరు 5 ఆదివారం
తిథి ద్వాదశి : రా. 12—43 ; అశ్విని రా. 11—52 ; సూర్యోదయం : రా. 7—38 మొదలు 9—18 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరిజినలు యొనరించిన
వరవర యత్రియము తవ మవంబువనగు దా
నొనాను పని పేయుకునికి
జేరయిజము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర శు॥ ఏకాదశి
శనివారం

ఔమ పరిస్థితులు

—:o:—

దేశంలో అనావృష్టి వల్ల ఔమం కాకపోయినా, దాదాపుగా ఔమం అని చెప్పదగ్గ పరిస్థితి ఏర్పడ్డానికి అంతా సిద్ధంగా వుంది. 15 సంవత్సరాలు ప్రణాళికా పద్ధతిన పోషణ శిబిరం తెచ్చిపెట్టడానికి కొనసాగిన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణం యొక్క ఫలితాన్ని దేశప్రజలు యీ విధంగా అనుభవించవలసి వస్తున్నది. లోక్ సభలో యీ పరిస్థితిని గురించి ఒక ప్రకటన చేస్తూ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లవంటి కొన్ని రాష్ట్రాలలో కాలాపూ ఔమ పరిస్థితి ఏర్పడి వున్నదని కేంద్ర ఆహార మంత్రి విశదం చేశారు. అయితే అయిన గాని, కేంద్ర ప్రభుత్వం లోని ఇంకా ఇతరులు గాని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడి వున్న అనావృష్టి పరిస్థితిని గురించి ఏమీ మాట్లాడలేదు. ఆహార మంత్రి వారిది 'ముదలైన రాష్ట్రాలు, లేకపోతే రాష్ట్రాలు, అన్న పదజాలంలో యీ అర్థం వున్నదనుకున్నా, ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి మాత్రం ఇటీవల లోక్ సభలో ఒక సందర్భంలో, ఆంధ్రప్రదేశ్ లో అనావృష్టి ఏర్పడినట్లు వార్త రేయి లేదని అండం జరిగివుంది. ఒక రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితి తీవ్రతరంగా వున్న సందర్భంలోకూడా కేంద్రంలో బాధ్యత గల మంత్రి పదవులలో వున్న పెద్దలు ఎందుకు ఇట్లా విషయం తెలుసుకోకుండా మాట్లాడుతారో అర్థంకాకుండా వుంది.

ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 17 జిల్లాలు అనావృష్టికి గురియై నావ అవస్థ పడుతూ వున్నాయి. పశువులకు గూడా గ్రాసం దొరకని పరిస్థితి ఏర్పడినట్లు రాష్ట్ర అధికారులు పేర్కొంటున్నారు. పైగా ఆంధ్రప్రదేశ్ లోని మెట్ట జిల్లాలలో యీ స్థితి ఇప్పటికీ ఎంతో ముందుగానే ఏర్పడివుంది. ఇప్పుడు తీవ్రతరమైంది. పంటలు బాగా పండించే జిల్లాలలో కూడా అదునులో వర్షం పడక పంటలు దెబ్బతిన్న సందర్భాలు వున్నాయి. మన రాష్ట్రములో కరువు పరిస్థితులు ఒక చక్రనేమి క్రమంలో ఏర్పడుతూ వుండటము ఒక్క కేంద్రానికే గాక, దేశంలో అందరికీ తెలిసిన విషయమే. అంతేకాక దక్షిణ రాష్ట్రాలలో అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ లోనే అధికంగా వుంది. ఈ విషయం కేంద్ర ఆహార వ్యవసాయ శాఖవారికి బాగా తెలుసు. ఎందుచేతనంటే దేశంలోని అనావృష్టి ప్రాంతాల మదింపును ఆ శాఖవారే ప్రకటించి వున్నారు.

ఈ పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వంలో వున్న వారు, అసలు విషయాలను వున్నవాటిని వున్నట్లు చెప్పక దాచిపెట్టడంలో అర్థం ఏమిటి? ఆంధ్రప్రదేశ్ లో ఇప్పుడు ఏర్పడిన ఔమ పరిస్థితిని తెల్సుకోవాలంటే అది ఒక్క రాష్ట్ర ప్రభుత్వం వల్లనే అయ్యే పని కాదు. కేంద్రం కూడా ఇందుకు పుష్కలంగా సహాయం చెయ్యాలి. ఇటీవల ఈ ఔమ నివారణ కృషికి దాదాపు ఒక 75 లక్షల రూపాయలు కేంద్రం ఇవ్వగలదని రాష్ట్ర అధికారులు ప్రకటించి వున్నారు. దాదాపు 17 జిల్లాల్లో ఏర్పడిన యీ విపత్తి స్థితిని తెల్సుకోడానికి ఇది ఏ మూలకు వస్తుంది?

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర మంత్రుల యీ వైఖరియేగాక, కేంద్రప్రభుత్వం వైఖరిగూడా గొప్పగా చెప్పుకోతగిన విధంగా లేదు. దక్షిణదేశంలో మూడు రాష్ట్రాలకు కావలసిన ఆహార ధాన్యాలను సరఫరాచేయవలసి వున్న ఆంధ్రప్రదేశ్ లో వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి పనులకు కేంద్రం చేస్తున్న సహాయం ఏ మొత్తంలో వుంటున్నది? శాసనసభలో వచ్చిన సావధాన తీర్మానానికి సమాధానం చెబుతూ ముఖ్యమంత్రి అన్న మాటలనుబట్టి చూస్తే, తక్కిన విషయాలసంగతి ఎట్లా వున్నా ఔమ పరిస్థితిని తెల్సుకోడానికి ఇతర రాష్ట్రాలకు ఇస్తున్న పద్ధతిలో, లేక స్థాయిలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు యీ సహాయాన్ని సమకూర్చడం లేదని విదితం అవుతున్నది. "రాష్ట్రంలో ఔమ పరిస్థితులు విస్తరించి ఏర్పడివున్న కారణాన్ని పురస్కరించుకొని, ఇతర రాష్ట్రాలకు ఇస్తున్న స్థాయిలోనే మన రాష్ట్రానికికూడా సహాయాన్ని సమకూర్చగలదన్న విశ్వాసం నాకు వుంది" అని ముఖ్యమంత్రి అన్నారు. ఇది అతి విచారకరమైన పరిస్థితి.

ముఖ్యమంత్రి ఇట్టి విశ్వాసంతో వుండవలసిందే కాని కేంద్రంలో శ్రీ సుబ్రహ్మణ్యం యేమి, శ్రీ కృష్ణమాచారి యేమి ఇంకో విధంగా భావిస్తున్నట్లు తోస్తున్నది. శ్రీ కృష్ణమాచారి ఆంధ్రప్రదేశ్ లో అనావృష్టి పరిస్థితి ఏర్పడినట్లు వర్తమానం లేదనడం, శ్రీ సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు మామూలుగానో, లేక దాదాపు మామూలుగానో ఎడ్డాయని అనడం మనం ఇక్కడ గుర్తించవలసి వుంది. ఈ విపరీత స్థితిని శ్రీ వావిలాల తమ ప్రసంగంలో చక్కగా వివరించారు

దేశంలో ఒక మూల అధికోత్పత్తి కొనసాగించాలంటూ; నిజంగా అధికోత్పత్తి సాగించగల రాష్ట్రాలకి తగు సహాయాన్ని చేకూర్చకుండా కేంద్రం ఏమి సాధించదలచుకున్నదో తెలియకుండా వుంది. జరిగిన రెండు ప్రణాళికలలో కేంద్రమేగనుక, ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో వున్న పెద్ద చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో సరిగ్గా వ్యవహరించి వున్నట్లయితే, యీ పాటికి దేశంలో కనీసం బియ్యానికన్నా కరువు లేకుండా పోయేది. ఆఖరికి చిన్నతరహా నీటివనరులకుగూడా ఇస్తానన్న సహాయాన్ని కేంద్రం ఇవ్వలేకపోయిందని ముఖ్యమంత్రి ఒకసారి వాపోవలసి వచ్చిందంటే, కేంద్రంలో వున్నవారు పరిస్థితులను అవగాహన చేసుకొని వ్యవహరిస్తున్నారా అనికూడా అనిపిస్తున్నది

ఇప్పుడు దేశంలో దాదాపు 70 లక్షల టన్నుల దాకా ఆహారధాన్యాల కొరత ఏర్పడవచ్చునని శ్రీ సుబ్రహ్మణ్యం అంటున్నారు ఇందులో ఎట్లా లేదన్నా బియ్యపు కొరత 10 లక్షల టన్నులవరకైనా వుండివుండవచ్చు. ఈ బియ్యపు కొరత గోధుమల అంత కొరత కాదు. ముందు ఈ కొరతను యీ అమలు జరిగిన రెండు నూడు ప్రణాళికలలో తీర్చుకొనివున్నట్లయితే దేశం పరిస్థితి ఎంతో బాగుండి వుండేది. కాని ఏ కారణం చేతనో, అది అట్లా జరగలేదు. విదేశాల మీద ఆధారపడటం అధికమైపోయింది. ఇప్పుడు ఎవరు చేయి విగించినా "త్రాహి" అనవలసిన పరిస్థితి ఏర్పడిపోయింది. ఇప్పటికైనా కేంద్రంలో, అధికారంలో వున్నవారు దేశం పరిస్థితులను, తమ దృష్టితో గాక, దేశం యొక్క మొత్తం క్షేమం దృష్టితో పరిశీలించి, ఇప్పుడు దేశం ఎదుర్కొంటున్న యీ విపరీత ఆహార పరిస్థితి నుంచి, ఆత్మగౌరవం చెడకుండా త్వరితగతిని బయటపడే మార్గాన్ని గూర్చి ఆలోచించడం ఎద్దతి.

వ్యవసాయం పట్ల బ్యాంకుల అలక్ష్యం

చెన్నారెడ్డి నిశితవిమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబర్ 3 :

భారత దేశం మొదటి నుండీ వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం యిస్తుండిగా, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖపాత్ర వహిస్తున్న బ్యాంకులు మాత్రం తమ దృష్టిని దీనిపై కేంద్రీకరించకపోవటం విచారకరమని రాష్ట్ర ఆర్థిక మంత్రి నేడు శాసన సభలో మాట్లాడుతూ చెప్పారు

అంతేగాక ఈ బ్యాంకులలో అధికత్వం వహిస్తున్న ధనిక వర్గాలు దేశంలో వార్తా పత్రికలపై కూడా అజమాయిషీ చెలాయిస్తూ వాటి ద్వారా ప్రజాభిప్రాయాన్ని కూడా వారే సృష్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

దేశంలోవున్న ప్రయివేట్ షెడ్యూల్డ్ బ్యాంకులన్నిటిని జాతీయం చేయాలని కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరవలసినదని మాదిస్తూ, సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై చర్చకు సమాధానమిస్తూ అర్థికమంత్రి పై విధంగా చెప్పారు.

పై అంశాలను దృష్టిలో పెంచుకొని పరిశీలించినప్పుడు బ్యాంకుల పైఖరి ప్రమాదకరమైనదే అయినా, బ్యాంకులను జాతీయం చేయవలసిన సమయం యింకా ఆసన్నమవ లేదని డా. చెన్నారెడ్డి పేర్కొన్నారు.

ప్రస్తుతం అర్థిక వ్యవస్థలో అయిదు బ్యాంకులు ప్రధానంగా పెత్తనం చెలాయిస్తున్నట్లు, ఒక వాదం దేశంలో వున్నదని పేర్కొంటూ అవి యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంకులు అని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ఈ బ్యాంకులలో వున్న సమారు 55 డైరెక్టర్లు బయట వాణిజ్య సంస్థలు 674 చోట్ల డైరెక్టర్లుగా వ్యవహరిస్తూ సుమారు 45 శాతం కంపెనీలను వారు తమ చేతులలో పెట్టుకున్నారని ఆయన చెప్పారు. ఇందువల్ల కొందరి చేతులలోనే ధనమంతా కేంద్రీకృతమై వున్నదని, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొంటేగాని ప్రజాస్వామ్య మార్గాన్ని ధన వికేంద్రీకరణను సాధించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యక్తుల శక్తి బలపడితే వ్యక్తి స్వాతంత్ర్యానికి ముప్పు రాగలదని ఆయన హెచ్చరించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తతతోనే మెలుగుతున్నదని, బ్యాంకులను జాతీయం చేయడానికి అదను చూచి నిర్ణయం తీసుకోవాలని కేంద్రం వేచి వున్నదనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మంత్రి తమ సమాధానంలో ప్రభుత్వం ఇటీవల కాలంలో అనేకసార్లు బుణసేకరణ జరిపినప్పుడు బ్యాంకులు—సమ్మిళితం ఇంపీరియల్ బ్యాంకు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా— ఏ మాత్రము పెట్టుబడి పెట్టలేదని వివరణ తెలియజేశారు. ఇందువల్ల ప్రభుత్వానికి చాల ఇబ్బంది కలిగిందని, గతంలో లాగ ఈ బ్యాంకులు ఇప్పుడు ప్రభుత్వానికి ఎట్టి సహకారం లేకుండా వ్యవహరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకులను వెంటనే త్వరపడి జాతీయం చేయడంవల్ల పనే యిబ్బందులను కూడా మంత్రి వివరిస్తూ, ఇలా చెప్పారు.

"వీటిని జాతీయం చేస్తే ప్రజలలో ఒక విధమైన సంతృప్తి ఏర్పడి, ప్రభుత్వ సహాయానికి రాజమార్గమవుతుంది. అందువల్ల ప్రజలకు దేశాభివృద్ధి పట్ల ఇంకా బాధ్యత, ఉత్సాహం కల్గి దక్షతలు అభివృద్ధి కావాలి. అంతే గాక, బ్యాంకులవల్ల సంపత్తులానికి సహకారం రెండు వైపుల కోట్ల రూపాయలు తక్కువ బుణంగా రైతులకు లభిస్తుంది. సహకార ఉద్యమం కూడా బలపడుతోంది. ఇందువల్ల బుణాల సహాయాన్ని తిరిగి తేలికగా కొనసాగించడం కూడా జరుగుతున్నది.

"ముఖ్యంగా సహకార భూమి తనఖా బ్యాంకులు, అర్థిక మండలులు చక్కని పాత్ర వహిస్తున్నాయి. జాతీయం చేసినందువల్ల వాటిలో పన్నున్న ధనాన్ని ఆదాయంగా పరిగణించి, అంతా ప్రజా కార్యక్రమాలపై త్వరపడి ఉపయోగించడం కూడా కష్టమే."

"అందువల్ల కేంద్రమే చాలా జాగ్రత్తగా ఆలోచించి జాతీయం చేయడం విషయంలో ఒక నిర్ణయానికి సమయం వచ్చినప్పుడు వస్తుంది. ఇప్పుడీ సభలో బలవంత పెట్టవద్దని, తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

అంతకుముందు తీర్మానం పై చర్చను ముగిస్తూ, బ్యాంకులను వెంటనే జాతీయం చేయగలిగితే ధన వికేంద్రీకరణకు అవకాశం వుంటుందని, లేనట్లయితే కొందరి చేతులలోనే ధనం కేంద్రీకృతమయ్యే ప్రమాదం వున్నదని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లల మర్రి వెంటకటేశ్వర్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేయాలన్న తమ మాటపట్ల ఏకీభవిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఈ విషయం వున్నదని అర్థిక మంత్రి పేర్కొన్నందున తమ తీర్మానాన్ని ఉపసంహరించుకొంటున్నామని శ్రీ వి. విశ్వేశ్వరరావు పేర్కొన్నారు.

నాగులతో సంప్రతింపులు

లోక్ సభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3 : కొంతమంది నాగులు విద్రోహచర్యలను యింకా కొనసాగిస్తున్నారు అనే కారణంగా తాము విద్రోహ నాగానాయకులతో చర్చలను నిరాకరించాల్సి వుంటుందని అనుకోవడం లేదని ప్రధాని శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

అయితే అంతమాత్రాన నాగులవిద్రోహ చర్యలను కొనసాగనివ్వమని, వాటిని అణచివేయడం జరుగుతుందనీ ఆయన వివరించారు.

నవంబర్ 29 న నాగులు ఒక పాసింజర్ రైలుపై దాడిచేసిన సందర్భంపై రైల్వేల మంత్రి ఒక ప్రకటన చేసిన త్వర్వార ప్రధాని అనేక ప్రశ్నలవరంపరకు జవాబు యిస్తూ పై విషయం చెప్పారు.

నాగానాయకులను వారు విద్రోహ కార్యలను కట్టిపెట్టేదాకా లేదా అలా హామీయిచ్చేదాకా ప్రధాని కలుసుకుని మాట్లాడరాదని శ్రీ ఎస్. ఎమ్. జెడ్జీ సూచించారు.

దానిపై ప్రధాని "నాగులు అట్టి హామీ యిచ్చారని, అయితే అందులో కొంతమంది దీనితో ఏకీభవించక, అల్లర్లు చేస్తున్నారని అన్నారు. అంతమాత్రంగా మేమవారితో మాట్లాడనని నిరాకరించలేదు. వారిని కలుసుకుంటానని మాటయిచ్చాను, అలా చేస్తాను" అని ప్రధాని అన్నారు.

—:o:—

శాసన పరిషత్తు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 3 : ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు నేడు నిరవధికంగా వాయిదా పడింది.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, పరిషత్తు సమావేశం గత నెల 19వ తేదీన ప్రారంభమై 13 రోజుల పాటు జరిగిందనీ, మొత్తం 47 గంటల 45 నిముషాల పాటు చర్చలు జరిగినవనీ, సభాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చెప్పారు.

ఒక సంతాప తీర్మానం ఆమోదింపబడింది. 4 సంఘాల నివేదికలు సభలో ప్రవేశపెట్టారు. మొత్తం 75 వత్రాలు సభ ముందుంచారు. మొత్తం 16 సావధాన తీర్మానాలను ఆమోదించి జవాబు చెప్పటం జరిగింది. ఒక సభా హక్కుల తీర్మానం ప్రతిపాదించబడింది.

ఆమోదించబడిన బిల్లులు—12. ప్రజలందరికీ ముఖ్యమైన ఒక అంశంపై స్వల్ప కాలిక చర్చ జరిగింది.

పరతులపై జాంబియాకు బ్రిటన్ సైనిక సహాయం

కెనెత్ కాండాతో ఒప్పందం: విల్సన్ ప్రకటన

లండన్, డిశంబరు 3 :

జాంబియా అధ్యక్షుడు కెనెత్ కాండాతో కుదిరిన ఒక ఒప్పందాన్ని పురస్కరించుకుని బ్రిటన్ జాంబియాకు ఒక విమానదళాన్ని, దానికి అండగా వుండే పదాతిదళాన్ని తరలిస్తున్నది

అధ్యక్షుడు కాండాతో ఒప్పందం కుదిరినట్లు బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్న పార్లమెంట్‌లో ప్రకటించారు. ఈ ఒప్పందం ఫలితంగా అరబ్ దేశాలు, ఆఫ్రికన్ దేశాల సేనలుకాకుండా, బ్రిటిష్ దళాలే జాంబియాను రక్షిస్తాయి.

నేడు ఆడిస్ అబాబాలో జరుగనున్న ఆఫ్రికా సమైక్య పాలన సంస్థ సమావేశంలో సభ్య దేశాల సేనలను ప్రవేశపెట్టే విషయమై జాంబియా ఒప్పుకొనవచ్చునని లేదా ఒప్పుకొనక పోవచ్చునని ప్రభుత్వం వర్గాల వారు అన్నారు.

కాని జాంబియాలోని ప్రధానమైన మూడు విమానాశ్రయాలు — ఎన్‌డోలా, లుసాకా, లివింగ్‌స్టన్‌లు— బ్రిటిష్ దళాల ఆజమాయిషీలోనే ఉండాలని, ఈ షరతు పైనే విమానాలను, సైనికులను పంపించగలమని బ్రిటిష్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

దీనివల్ల ఇతర దేశాల సైనిక రవాణా విమానాలు, ఈ స్థావరాలను ఉపయోగించడానికి ఏ మాత్రం వీలు ఉండదు.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధనసంస్థ దళాలు రొడీషియాపై దాడిచేయడానికి ప్రయత్నించిన పక్షంలోను, ఆఫ్రికన్ దుండగులు సరిహద్దును దాటి రొడీషియాలో ప్రవేశించిన పక్షంలో తమ విమాన దళాలను ఉపసంహరించుకొన గలమని కూడా బ్రిటన్, జాంబియాకు తెలిపింది.

ఇదిలా ఉండగా బ్రిటిష్ విమానాలు సైనిక దళాలను తరలించడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, ఇతర దేశాల నుంచి సైనికులను పిలిపించే హక్కును జాంబియాకు ఉన్నదని లుసాకా నుంచి వచ్చిన వార్త తెలియచేస్తున్నది.

బ్రిటిష్ విమానాలరాక

లుసాకా, డిసెంబరు 3 : సైనికుడళం సహాయాన్ని అందజేయ పిలిచిందిగా జాంబియా అధ్యక్షుడు శ్రీ కెనెత్ కాండా చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని బ్రిటిష్ సైనికదళానికి చెందిన మొదటి విమానం నేడు ఇక్కడకు వచ్చింది.

ఇది వాలుగు ఇంజన్లగల బ్రిటానియా జెట్ ట్రాన్స్‌పోర్ట్ విమానం. ఎక్కడకు 200 మైళ్ల దూరంలో ఉన్న ఎన్‌డోలాలో బ్రిటిష్ జావలిన్ జెట్ ఫైటర్ విమానాలు కొన్ని నేడు దిగనున్నవి.

మద్రాసు రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయికి అంతరాయం

నాలుగురోజులపాటు 169వస్త్రాల మిల్లులు మూసివేసే సూచన

కోయంబత్తూరు, డిసెంబరు 3—విజ్ఞప్తి యర్థలోనిటిలిల్వల శక్తిని పెంపొందించేందుకు కొన్ని అత్యవసరమైన ఏర్పాట్లు చేయడానికి కుదా జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన మూడు విద్యుత్ కేంద్రాలు డిసెంబర్ 13 నుంచి నాలుగురోజుల పాటు మూసివేసి నప్పుడు మద్రాసు రాష్ట్రంలోని దాదాపు 169 వస్త్రాల మిల్లులను మూసి వేయడం గాని లేక అవి తమ స్వంత జనరేటర్ల ద్వారా పనిచేయడం కాని జరుగుతుందని తెలియవచ్చింది.

5వ ఉక్కు కర్మాగారంపై కేంద్రం పరిశీలన

శ్రీ సంజీవరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 2 : 5వ ఉక్కు కర్మాగార స్థల నిర్ణయ విషయం ఇంకా కేంద్రమంత్రివర్గ పరిశీలనలోనే ఉన్నదని శ్రీ సంజీవరెడ్డి నేడు పార్లమెంటరీ సంప్రదింపు సమావేశంలో అన్నట్లు తెలుస్తున్నది.

బొగ్గు గనుల ప్రాంతంలోకాక ఇతర త్రా ఈ ఫ్యాక్టరీని నిర్మించటం లాభకరంగా ఎంతవరకు ఆచరణయోగ్యమనే విషయం దృష్ట్యా ప్రస్తుత పరిశీలన జరుగుతుందని, లంగ్లా—అమెరికన్ బృందం ఈ అంశాన్ని పరిశీలించలేదని ఆయన వివరించారు.

విజ్ఞాన భౌతికకాయానికి అంత్యక్రియలు

వారణాసి, డిసెంబరు, 2—నేటిఉదయం ప్రయాగంలో ఇక్కడ మరణించిన విజయనగరం మహారాజకుమార్ భవులికకాయానికి నేటి సాయంకాలం ఇక్కడ చారిత్రాత్మకమైన మణికర్ణికా ఘట్టంవద్ద పూర్తి రాజలాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

వర్షాభావ పరిస్థితి చక్కదిద్దే చర్యలు

రెండు రోజులలో ప్రకటించగలమని రెవిన్యూమంత్రి రామచంద్రారెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్3—రాష్ట్రంలో వర్షాభావంవల్ల ఏర్పడిన కొరత పర్యవసానాలకు రైతులకు చేయవలసిన సహాయంపై ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి అప్రమత్తమై వ్యవహరిస్తోందని ఈ విషయమై రెండు రోజులలో ఒక ప్రకటన చేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఇవాళ శాసన పరిషత్తులో, ఈ విషయమై రెండు రోజులుగా జరిగిన చర్చకు సమాధానమిస్తూ తెలియజేశారు. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షస్థానంలో వున్నారు.

మంత్రి తమ సమాధానంలో ఇలాచెప్పారు: "దాదాపు 25 మంది సభ్యులు మాట్లాడారు. చాలవరకు నిర్మాణాత్మక మాటలు చేశారు. మేము చేస్తున్న కొన్ని పనుల గూర్చి చెప్పారు. తమ ప్రాంతంలో హెచ్చు పనులు జరగాలని సభ్యులు చెప్పిన దాంట్లో అసమంజసము ఏదీ లేదు. అయితే ముందు పెదుకలు ప్రకారం ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుంది.

"మేమిచ్చిన పత్రంలో పూర్తిగా దెబ్బతిన్న ప్రాంతాల గురించి ప్రస్తావించాము. అందులో ఉపహరించని వాటిని గూర్చి చర్చ తీసుకోటల్లేదని కాదు. పర్యంపేట తాలూకాలో పాకాల ప్రాజెక్టుకోసం అయిదు లక్షల్లు ఖర్చు చేశాము.

"మంత్రివర్గం రెండురోజుల దీనినిగురించి చర్చించింది. మంత్రులు జిల్లాలకు వెళ్లి చూసి వచ్చారు. నివేదికలు ఇచ్చారు. శాశ్వత బ్యాచ నివారణకు పెద్ద ప్రాజెక్టులు కడుతున్నాము. అట్టి పనులులేనిచోట చెరువులు బాగు చేయిస్తున్నాము. బావులు త్రవ్విస్తున్నాము. క్షామం వచ్చాకనే ఈ పనులు ప్రారంభించలేదు. భగవత్కృప అట్టి ఈ ఏడు వర్షాభావం వచ్చింది.

"18 ఏండ్లలో ఎంతవరకు సాధించగలమో ఆలోచించండి. వాస్తవాన్ని గ్రహించండి. అవసరం తక్కువనేని చెప్పరనిగారు. మనం నిక్కచ్చిగా పని చేయాలి. ప్రతిపక్ష నాయకులను సంప్రదించారు. ఈ రాష్ట్రం పంచి గత సంవత్సరం ఎంత ఎరుమతి చేశామో చూచుకోన్నాము. ఇతర దేశాలుంచి, ఇతర రాష్ట్రాలనుంచి బియ్యం వస్తాయని అసకో పిలులేదు. మన ఉత్పత్తిలో కాలం ఎల్లా వెళ్లదీసుకోవాలో ఆలోచించాలి. కేవలం కరువు వచ్చినది అందోళనచేసి లాభలేదు.

"దెబ్బతిన్నచోట కిస్తు సహాయాల వాయిదా యిస్తామని చెప్పారు. అయితే ఎక్కడెంత పండిందో లెక్కలు వచ్చాక అది జరుగుతుంది. ఈ విధంగా అయితే పుణ్యకాలం దాటి పోతుందన వచ్చు. కలెక్టర్ల నివేదికలు వచ్చాక రెవిన్యూ బోర్డుతో పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తారు. మంచి నీటి వసతికి ఎంత ఖర్చు చేయాలో తెల్సుకోవాలి. గంజి కేంద్రాలు జీవిత భత్యం ఇస్తే ఎంత దుర్వినియోగం అవుతుందో గతానుభవం మనకు తెలుసు. ఇది నిజమైన పరిహారంగాదు. దీర్ఘంగా ఆలోచించాలి. పున్న బావులలోతు కొట్టించాలి. చెరువుల మరమ్మతు చేయించుకోవాలి. వాడుపడితే మట్టి కొట్టుకుపోయే రోడ్డు వేసుకొనే లాభంలేదు. మామూలుగా జరిగే రోడ్డు పనులు కొన్ని వున్నాయి. ప్రతి బ్లాకుకు రెండు లక్షల రూపాయలు కేటాయించబడింది.

"మరీ వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలు ఇష్టపడినవి విరాళాలు మినహాయించాలంటున్నారు. రాస్తాల నిర్మాణానికి కొన్నికోట్ల రూపాయలు వున్నాయి. చిన్నచిన్న పనులు బాగుచేస్తాము. మేము ఏమి చేస్తామో దేవెల్లుండి శాసన సభలో చెబుతాము. అర్జెన్సీ పడవలసిన అవసరంలేదు. పరిహారంనుంచి వెళ్లు ధాన్యాలను మనం అరికట్టుకోవాలి. ప్రతివారు తమ బాధ్యతలను నిర్వర్తించాలి. అనంతపురంజిల్లాకు 15 లక్షల రూపాయలు, చిత్తూరుజిల్లాకు 5 లక్షలు కేటాయించాము. ప్రభుత్వం అప్రమత్తమై వున్నది. గోదావరి జిల్లాలో బాగా పండింది. అందువల్ల భయం లేదు."

రాయలసీమ. విశాఖ జిల్లాలలో క్షామం

తక్షణం 4 వేల టన్నుల బియ్యం రవాణా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 3 : పశ్చిమ గోదావరి, రాయలసీమ, విశాఖపట్టణం జిల్లాలలో కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు, 4 వేల టన్నుల బియ్యం పాటూ పాటిన అక్కడికి తరలిస్తున్నారని నిన్న ఇక్కడ అందిన ఒక వార్త తెల్పుతోంది.

ముఖ్యమంత్రి సమర్థన

(1 వ పేజీ తరువాయి)

పూర్వకంగా రాలేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవేళ శాసనపరిషత్తులో శ్రీ వి. వి. రాఘవాచారి వివరణకు బదులుగా చెప్పారు.

బహుశా ఆ పంథంవారు ఇక్కడ జవరణలన్నీ పూర్తిగాకముందు సమావేశమై ఉండవచ్చునని, ఉపాధ్యక్షుని నామనిర్దేశంపున్న విశ్వవిద్యాలయాలు కూడా ఉన్నవని ముఖ్యమంత్రి అన్నారు. తెలుగు బోధనాభాషగా వెయ్యాలని శాసనసభ్యులు చాలమంది కోరుతున్నారని, విద్యాధికారం, బోధనాభాష విషయంలో అవసరమైనప్పుడు మార్పులు చేసే అధికారం ప్రభుత్వానికి ఉండాలని, దేవరింపుల పల్లి ఒకగేది లేదని ముఖ్యమంత్రి అన్నారు.

ధాన్యం సరఫరాలకు డాలర్లలో చెల్లింపు

అమెరికా షరతు విధించే సూచన

న్యూయార్క్, డిసెంబరు 2 : పరాయి దేశ కాల్కరీంద విదేశాలకు సరఫరా చేసే ఆహార ధాన్యాల విలువలో కొంతమేరకు ఖర్చుపై డాలర్లలో చెల్లించాలని అమెరికా గట్టిగా కోరటం సంభవమని తెలుస్తున్నది.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు విదేశాంగ, వ్యవసాయ శాఖల మంత్రులను కలుసుకొనుమన్నారు.

వివిధ దేశాలకు అమెరికా ధాన్యాల సరఫరా కార్యక్రమాలను ఈ సమావేశంలో ఆమూలాగ్రంగా పరిశీలించమన్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయంలో అమెరికా విధానాలు మరింత కఠినంగా రూపొందగలవని అధికారులు వ్యక్తపరిచారు.

ఈ షరతు ఫలితంగా భారత్, పాకిస్తాన్, సింహళం, బర్మా మొదలుగాగల దేశాలు అమెరికా ధాన్య సరఫరాలకు డాలర్ల రూపములో కొంత మొత్తము చెల్లించవలసి ఉంటుంది.

—:o:—

ప్రభుత్వ రంగ సంస్థలలో బోనస్

20 శాతం గరిష్ఠపరిమితిసూత్రం అమలుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 2 : బోనస్ చట్టం లోని నిబంధనలు, ప్రైవేటు సంస్థలకు వలె ప్రభుత్వ సంస్థలకు పూర్తిగా వర్తింప చేయాలని ప్రభుత్వం నేడు అత్యున్నత స్థాయిలో నిర్ణయం గైకొన్నట్లు తెలుస్తున్నది.

నేటి నిర్ణయంవల్ల 20 శాతం గరిష్ఠ బోనసు మాత్రంకూడా వర్తింప చేయటం జరుగుతుంది.

చైనాదాడిచేస్తేభారత్‌కు బ్రిటన్ మద్దతు

కామన్స్ సభలో మంత్రి ప్రకటన

లండన్, డిసెంబర్ 2 : భారత్ చైనా సరిహద్దు పరిస్థితి అత్యంత క్లిష్టంలో బ్రిటిష్ ప్రభుత్వం గమనిస్తున్నదని కామన్వెల్త్ వ్యవహారాల సహాయ మంత్రి నేడు కామన్స్ సభలో ప్రకటించారు.

భారత్‌పై దాడి జరిపే పక్షంలో లోడ్డాయికు అభ్యర్థన అందిన వెంటనే త



రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు అర్జెంటైనా వ్యవసాయ మంత్రి శ్రీ వాల్టర్ కిల్లర్, సమీపంలో 29 వ తేదీ రాష్ట్రపతిభవన్‌లో కలుసుకొన్నప్పటి దృశ్యం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు హైదరాబాద్

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీసులందు ఆంధ్రప్రదేశ్ నందుగల ప్రభుత్వ ఆర్ట్స్, మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్‌లు, వైద్యశిక్షణ ఇన్‌స్టిట్యూషన్‌లు మరియు ట్రెయినింగ్ కాలేజీలయందు ఈ క్రింద తెలిపిన వివరముల ప్రకారము ట్యూటర్లు మరియు డెమాన్‌స్ట్రేటర్లుగా (స్త్రీలు, పురుషులు) నియమింపబడుటకు 5—1—1966 తేదీ సా. 5—00 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

వరుస నెం.	ఖాళీల వివరములు	ఆంధ్ర ప్రాంతము: స్త్రీ & పురుషులు అభ్యర్థులైన ఖాళీల సంఖ్య	ఆంధ్ర ప్రాంతము: స్త్రీలు మాత్రము అభ్యర్థులైన ఖాళీల సంఖ్య	తెలంగాణా ప్రాంతము: స్త్రీ & పురుషులు అభ్యర్థులైన ఖాళీల సంఖ్య	తెలంగాణా ప్రాంతము: స్త్రీలు మాత్రము అభ్యర్థులైన సంఖ్య	మొత్తము
1.	ఇంగ్లీషు ట్యూటర్	22	3	6	1	32
2.	తెలుగు ట్యూటర్	7	1	1	1	10
3.	తెక్కలి ట్యూటర్	13	..	3	...	16
4.	ఉర్దూ ట్యూటర్	1	..	..	...	1
5.	హిందీ ట్యూటర్	1	..	..	...	1
6.	ఫిజిక్స్ డెమాన్‌స్ట్రేటర్	21	2	18	1	42
7.	కెమిస్ట్రీ —,,—	31	2	16	1	50
8.	బాటనీ —,,—	9	4	5	1	19
9.	జూవాలజీ —,,—	14	3	7	1	25
10.	హెచ్. హెచ్. అర్ట్స్ ,,	....	4	...	...	4
11.	సైకాలజీ —,,—	....	1	...	...	1
	ట్రెయినింగ్ కాలేజీలు					
1.	ఇంగ్లీషు ట్యూటర్	....	...	1	...	1
2.	హిందీ —,,—	2	...	1	...	3
				పూర్తి మొత్తము		

గమనిక: (i) తెలంగాణా ప్రాంతములోకంద గుర్తింపబడిన ఖాళీలు లోగడ హైదరాబాద్ స్టేట్‌నకు చెంది, ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో కలిసిపోయిన ప్రాంతములందు 15 యేండ్లు అంతకుపైన నివాసముగలవారికి కేటాయింపబడినవి. ఇట్టివారు 1959 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంటు (నివాస విషయమైన రిక్రూట్‌మెంటు) రూల్సు ననుసరించి పొందిన ఎలిజిబిలిటీ సర్టిఫికేట్లు దాఖలు చేయవలెను.

(ii) ఖాళీల పూర్తి మొత్తము 205 లో 9 ఖాళీలు షెడ్యూలు తెగల అభ్యర్థులకు, మరియు 28 షెడ్యూల్డు కులముల అభ్యర్థులకు కేటాయింపబడినవి. మిగిలిన 168 పోటీకి వదలబడినవి.

(iii) ఈ ఉద్యోగములకు దరఖాస్తు చేయువారు మొదట తమ పేర్లను ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజ్‌లో రిజిస్టరు చేయించుకొని, తమ దరఖాస్తు ఫారములపైన రిజిస్ట్రేషన్ నెంబరు తప్పక గుర్తింపవలెను. ఈ రిజిస్ట్రేషన్ నెంబర్లు లేని దరఖాస్తులు గమనించబడవు.

విద్యార్హతలు:

అభ్యర్థులు యీ క్రింది విద్యార్హతలు పొందియుండవలెను.

(ఎ) దరఖాస్తుచేయు సబ్జక్టుకు సంబంధించి, రాష్ట్రములోని యే యూనివర్శిటీ నుండిగాని ఎం. ఏ. లేక బి. ఏ. (ఆనర్స్) లేక ఎం. ఎస్. సి., లేక బి. ఎస్.సి. (ఆనర్స్) డిగ్రీ పొందియుండవలెను. లేక

(బి) ఆ యా సబ్జక్టులందు రాష్ట్రములోని యే యూనివర్శిటీనుండిగాని, 1 క్లాస్ బి. ఏ. లేక బి. ఎస్‌సి. డిగ్రీ పొందియుండవలెను.

(సి) ట్రెయినింగు కాలేజీలో ట్యూటర్ ఉద్యోగమునకు దరఖాస్తు చేసువారికి పైన తెలిపిన (ఎ) లేక (బి) అర్హతలతోపాటు, రాష్ట్రములందలి యే యూనివర్శిటీ నుండిగా టీచింగ్ డిగ్రీకూడా పొందియుండవలెను.

గమనిక: యూనివర్శిటీ గ్రాంట్స్‌కమిషన్‌చే ఆమోదింపబడిన ఇతర యే యూనివర్శిటీ నుండిగాని పైన తెలిపిన డిగ్రీలకు సమానమైన డిగ్రీలు గలవారు కూడా దరఖాస్తు చేయుటకు అర్హులు.

3. వయస్సు: తేది 1—7—1966 నాటికి 18 యేండ్లకుపైన 30 యేండ్లకులోపు ఉండవలెను.

గమనిక: జనరల్ రూల్సుకు సంబంధించి III వ షెడ్యూలులో వివరింపబడిన షెడ్యూల్డు తెగలు మరియు షెడ్యూల్డు కులములకు చెందిన అభ్యర్థులు కున్నట్లే I వ షెడ్యూలులో వివరింపబడిన యేజన్సీ ప్రాంతపు ఆదివాసి తెగలవున్న 5 యేండ్లవరకున్న వయోపరిమితి పెంచబడును. ప్రస్తుతము యుద్ధరంగములో పనిచేయుచున్న జవానుల భార్యలకు వయోపరిమితి నియమములు లేవు. తేది 1—1—1964 న మరియు ఆటుతర్వాత తూర్పు పాకిస్థాన్‌నుండి ఇండియాకు వలసవచ్చిన నిరుద్యోగులకు తగిన నిర్ణయము చూపినయెడల 3 యేండ్లవరకు వయోపరిమితి పెంచబడును.

4. ఫీజు: చెల్లించవలసిన ఫీజు రు. 10. యుద్ధములో పనిచేసే వారు (ఇ. ఎస్. ఎ యందు పనిచేసే వారితోసహా), మరియు ఆంధ్రప్రదేశ్‌నందలి షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులు, ఏజన్సీ ప్రాంతములోని ఆదివాసుల తెగలకు చెందినవారు ఈ ఫీజు చెల్లించవలసియుండరు.

5. ఈ ఉద్యోగముల కివ్వబడు జీతము స్కేలు: రూ. 150—10—200 మరియు ప్రభుత్వమునే నిర్ణయించబడిన స్కేలు ప్రకారముగాని లేక చెల్లించవలసిన మామూలు అలవెన్సులుగాని ఈ జీతముతోచేర్చి యివ్వబడును.

6. పై ఉద్యోగములకు సంబంధించిన పూర్తి వివరములు దరఖాస్తు ఫారముల సెట్టుకు రు. 1/ చలానాద్వారా చెల్లించి డైరెక్టర్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—22 వారినుండి పై సెట్టు పొందగలరు. ఫారములకై చెల్లించవలసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వఖాతాకు "XXII. Education—F. General E. Miscellaneous—IV. Other items—Fee for application form" అని హెడ్డుకు జమకట్టవలెను. చలానాతోపాటు స్వంత అడ్రసువ్రాసి తగినంత స్టాంపులేసి కవరుకూడా జతపరిచి పంపవలెను. చలాను మరియు సొంత అడ్రసుగల కవరు లేకుండా ఫారములకై పంపబడు అభ్యర్థనలు గమనింపబడవు.

7. దరఖాస్తు ఫారములకు పంపబడు అభ్యర్థనలపైన ఈ క్రింద తెలిపిన విధముగా వ్రాసి ఈ క్రింద తెలిపిన అడ్రసునకు పంపుకొనవలెను.

".....(సబ్జక్టు) నందు ట్యూటర్ లేక డెమాన్‌స్ట్రేటరుగా నియమింపబడుటకు దరఖాస్తు"

"డైరెక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్—22."

గుర్తింపు: (1) సొంత అడ్రసు వ్రాసిన కవరు 25 cm x 10 cm కొలతలు గలిగి 25 పైసల స్టాంపు అంటింపబడినదై యుండవలెను.

(2) ఆంధ్రప్రదేశ్‌నందుగాక ఇతర ప్రాంతములనుండి ఫీజు చెల్లింపబడుచున్నచో చలానాయొక్క కుడివైపు పై భాగమున ఎర్రపెన్నుతో "ఆంధ్రప్రదేశ్ స్టేట్" అని వ్రాయవలెను.

ఎల్ బుల్లయ్య,
డైరెక్టర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్.

రిజర్వు నిధి వసూలులో అక్రమాల నిరోధం

తగు చర్యలు తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశం: పరిషత్తులో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 3: దేశరక్షణ నిధి వసూలులో అక్రమాలు జరగకుండాను, అధికారులేని సంస్థలు వసూలు చేయకుండాను, చర్యలు తీసుకొనవలసిందిగా పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, కలెక్టర్లకు, జిల్లాపరిషత్తు అధ్యక్షులకు ప్రభుత్వం ఉత్తరువు చేసినదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనపరిషత్తులో శ్రీ సింగరబోయిన రామకృష్ణయ్య ప్రశ్నకు బదులుగా చెప్పారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షస్థానంలో వున్నారు.

శత్రువును పారద్రోలడానికి జరుగుతున్న యుద్ధంలో సహాయపడడంకోసం ఆంధ్రదేశప్రజలు చూపుతున్న అపారమైన ఉత్సాహాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. నిధుల వసూలులో ముఖ్యమంత్రిలేనిది, జమ్మూ—కాశ్మీర్ సహాయనిధి, అనాథ్యులయిన సైనికుల, అనాథుల సహాయనిధి, దేశరక్షణనిధి అని నాలుగు నిధులు ప్రత్యేక ప్రయోజనాలకోసం వున్నవని ముఖ్యమంత్రి తెలిపారు.

దేశరక్షణనిధికి విరాళాలను పంపేవారు ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి, జిల్లాకలెక్టర్లు, జిల్లాపరిషత్తుల అధ్యక్షులకు పంపి, రసీదులను పొందవచ్చునని ఆయన చెప్పారు.

తెలుగు సంక్షిప్త లేఖనమును అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించినదని, దాని ననుసరించే శ్రీ ఎం. శ్రీనివాసరావు వ్రాసిన గ్రంథాన్ని సంస్కరించబడినదని, కొత్తపుస్తకాలను ప్రభుత్వం వారు విక్రయిస్తున్నారని, శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి జవాబిస్తూ, మూడవ త్రైమాసికంలో ప్రభుత్వం 43.39 లక్షల రూపాయల బుణాన్ని వసూలు చేసినదని, దానిని అభ్యుదయ కార్యాలకు ఖర్చుచేసినదని చెప్పారు. దీనివల్ల వచ్చిన ఆదాయాన్ని తెలుప వీలుపడదని, 24 కోట్ల 11 లక్షల రూపాయలు వడ్డీగా చెల్లించబడినదని ఆయన తెలిపారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి సమాధానమిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలను గురించి న్యాయమూర్తి గోపాలకృష్ణవారియర్ ఇచ్చిన నివేదిక ప్రభుత్వం పరిశీలనలో వున్నదన్నారు.

65—66 లో అయిదారుతరగతుల హిందీ పాఠ్యపుస్తకాలు తృప్తికరంగా సరఫరా కాలేదనీ భవిష్యత్తునకు ఫిర్యాదు రాలేదని ఆయన చెప్పారు.

విద్యాశాఖ విభజన

విద్యాశాఖను మూడు విభాగాలుగా చేయడానికి అయిదారోళ్ళు పడుతుందని, ఇప్పుడు రెండు శాఖలుగా విభజించబడినదని ఆ యన తెలిపారు.

తిరుపతి కేంద్రీయ విద్యాపీఠంవారు నిర్వహించే శిక్షా (శాస్త్రి) పరీక్షలను బి. యిడి. లేక బి. టి. పరీక్షలతో సమానంగా చేసేసందర్భంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు దీనికి సమాధానం రాలేదని, శ్రీ రామకృష్ణయ్య ప్రశ్నకు బదులుగా విద్యామంత్రి చెప్పారు.

—:o:—

శ్రీ ఎన్ టి రామారావు బృందం వీధులలో నిధి సేకరణ

విజయవాడ, డిసెంబరు 3: ఈ ఉదయం శ్రీ ఎన్. టి. రామారావు బృందం వీధులలో సాగించిన నిధిసేకరణ కార్యక్రమం పోలీసు అధికారులకు పరీక్షాసమస్యగా పరిణమించింది. గుంటూరులో జరిగిన సంఘటనలదృష్ట్యా పోలీసు అధికారులు జాగరూకులై గట్టి బందోబస్తు చేశారు.

శ్రీ రామారావు బృందంలో శ్రీయుతులు రామారావు, ఎన్. వి. రంగారావు, ముక్కామల, రాజనాల, పద్మనాభం, కాంతారావు, శ్రీమతులు రాజసులోచన, లక్ష్మీరాజ్యం, దేవికి మొదలగువారు 4 జీపులలో నిల్చొని జోలెపట్టి నిధి సేకరించారు.

ఒక్కొక్క జీపుచుట్టూ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసి, ఒక జీపు వెళ్లగానే ఇంకో జీపు వెళ్లటానికి ఏర్పాట్లు చేయటంవల్ల చూడటానికివచ్చిన ప్రజలకు ఎక్కువ యిబ్బంది కలుగలేదు.

శ్రీ శ్రీనివాసమహల్‌నుండి ఉదయం 11 గంటలకు ప్రారంభించి చిట్టినగరం, సూర్యారావుపేట, బట్టలబజారు, పటమటాలయం, బ్రాహ్మణవీధిమీదుగా బ్యారేజీవరకు అక్కడినుండి రైలుబ్రిడ్జికిందిగుండా గవర్నరుపేటలో బీసెంటురోడ్డుమీదుగా వచ్చి, గాంధీనగర్‌లో నాగేశ్వరరావు గంటలు రోడ్డుమీదుగా జింఖానారోడ్డుచేరి అక్కడనుంచి శ్రీ రామారావు స్వగృహం చేరారు. త్రోవపొడుగునా రోడ్డుకు యిరుప్రక్కల, మేడలమీద స్త్రీలు పురుషులు అసంఖ్యాకంగా చేరి రక్షణనిధికి తమ తమకానుకలనుసమర్పించారు. కొందరు దావుగా వచ్చి పుష్పమాలలు సమర్పించి, సంచీలలో రూపాయినోట్లు సమర్పించి కరచాలంచేసి పోయారు. కొన్ని మాసిన వస్త్రాలు, ఒక ఉంగరం కూడా సేకరించారు. రూపాయి, అర్ధ, పావలా, పదిపైసలు, 5 పైసలు యథాశక్తిగా సమర్పించారు. నిధిసేకరణసంఘంవారు ప్రత్యేకంగా పెద్దమొత్తాలు సేకరించారు.

శ్రీ హబీబుల్ రియాత్ పబ్లిషారదారి అవులియానా "ఉరుసు" 6వ తేదీ సోమవారం రాత్రి 9—30 లకు విజయవాడ ఇస్లాంపేటలో నుండి బయలుదేరును. 7 మంగళవారం రాత్రి 9—30 నుండి ఖవ్వాలీ జాఫర్ సాదిక్ ఖవ్వాలిపాటలతో జరుగును.

ఉక్కు వస్త్రాలు!

లండన్, డిసెంబరు 3: అమెరికా, స్వీడన్ సహకార ఫలితంగా ఈ కొత్తరకం వస్త్రం తయారవుతున్నది. స్టాయిన్‌లెస్‌స్టీల్ దారంతో పటిష్టం చేయబడిన ఈ గడ్డ వచ్చే సంవత్సరం నుంచీ ఉత్పత్తి కానున్నది.

ఈ వస్త్రాన్ని అమెరికాలో కనుగొన్నారు. దీనికి అవసరమైన ఉక్కు దారాన్ని తయారు చేయవలసింది గా, వస్త్రం పేటెంటుదారులు అమెరికా, బరోసాలోని ఉక్కు పరిశ్రమకు లను కోరగా, శాండ్‌విక్‌లోని స్వీడిష్ సంస్థ పరిగ్గా సరిపోయేదారాన్ని తయారు చేసింది. శస్త్ర చికిత్స అవసరాల కోసం అత్యంత సున్నితమైన ఉక్కు దారం తయారు చేయటం కోసం ఆ సంస్థ సాగించిన పరిశోధన వల్ల ఈ దారం తయారీ సాధ్యమైనది.

తుప్పు పట్టని ఈ ఉక్కుదారాన్ని అమెరికా సంస్థకు స్వీడిష్ సంస్థ పంపుతుంది. ఆ దారాన్ని మిల్లీమీటర్లలో ఏడువేలభాగం వంతు వ్యాసం కలిగిన దారంగా అమెరికా సంస్థ తయారు చేస్తుంది.

తివాచీలు, కార్మికులపై దుస్తులు మొదలైన వాటి తయారీ కోసం ఈ వస్త్రాన్ని ఉపయోగించాలని ప్రారంభంలో ఆశించటం జరిగింది గాని, పర్యటకూ ధరించేందుకు అనువుగా ఈ వస్త్రాన్ని తయారు చేయటం కూడా ముసముందు సాధ్యపడవచ్చు.

(నాఫిన్)

కీడారంగం

ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రపై రష్యా జట్టు గెలుపు

హైదరాబాద్, డిసెంబర్ 3: భారతదేశంలో పర్యటిస్తున్న రష్యన్ ఫుట్‌బాల్ జట్టుకు, ఆంధ్రప్రదేశ్ XI జట్టుకు మధ్య నిన్న ఇక్కడ ఫలేమైదాన్‌లో జరిగిన పోటీలో రష్యాజట్టు 11—3 గోలులతో గెలిచింది.

దాదాపు 50 వేలమంది ప్రేక్షకులు ఈ పోటీ తిలకించారు. రష్యాజట్టులోని వయోలిన్, బాసరేవ్, గోలోడుబోకోలు అట ద్వితీయార్థంలో అయిదు నిముషాలలోనే వెంటవెంటనే గోలులను చేశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టంతాను పిళ్లే, రష్యన్ అటగాండ్రకు బహుమతులను పంచిపెట్టారు.

కూచ్ బీహార్ ట్రోఫీ: పశ్చిమ మండలం జట్టు కైవసం

బొంబాయి, డిసెంబర్ 3: ఇక్కడ జరిగిన అఖిల భారత అంతర్ పాఠశాలల క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో పశ్చిమమండలంజట్టు నిన్న ఉత్తరమండలంజట్టును ఓడించి కూచ్ బీహార్ ట్రోఫీని కైవసం చేసుకొన్నది.

తుదిస్కోరు వివరాలివి: ఉత్తరమండలం జట్టు మొదటి ఇన్నింగ్స్—199, రెండవ ఇన్నింగ్స్: 219, పశ్చిమమండలం మొదటి ఇన్నింగ్స్: 266, రెండవ ఇన్నింగ్స్: నాలుగు వికెట్లకు 130 పరుగులు.

ఫ్లైవెయిట్ బాక్సింగ్ పోటీలో సాల్వతోరే బురున్నీ గెలుపు

సిడ్నీ, డిసెంబర్ 3: ప్రపంచ ఫ్లైవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఇటలీకిచెందిన స్యాతోరే బురున్నీ నిన్న ఇక్కడ ఆస్ట్రేలియా ఛాంపియన్ రాకీ కెల్లరీని, 13 వ రవుండ్‌లో పడగొట్టి ఛాంపియన్‌షిప్‌ను సాధించుకొన్నాడు.

విజ్జీకి ఎం. సి. సి. జోహార్లు

విజయనగరం మహారాజకుమార్ మృతిచెందడం క్రికెట్‌రంగానికి తీరని లోటనని ఎం.సి.సి. సహాయకార్యదర్శి శ్రీ డోనాల్డ్ కార్ పేర్కొన్నారు. ఎం. సి. సి. కి విజ్జీ పంచి మిత్రుడని ఆయన అన్నారు.

ఇదిలావుండగా విజ్జీ 61 వ జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు సమర్పించడం చుకొన్న ఒక సావనీర్‌ను యిప్పుడు స్మారక సంచికగా రూపొందించారు.

ప్రముఖ పత్రిక రచయిత శ్రీ కె. శ్రీ దత్తు, ఆంధ్రప్రదేశ్ క్రీడాసంఘాల సభ్యుడు శ్రీ కె. వి. గోపాలరత్నంగార్లు ఈ సంచికకు సంపాదకులు.

భారత్‌కు చైనా కొత్త ప్రమాదం

స్వరణ్‌సింగ్‌తో అమెరికా ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 3: భారతదేశపు ఉత్తరసరిహద్దులలో చైనా తెచ్చిపెట్టిన కొత్త ప్రమాదం వంటివేరకు గలదన్న విషయాన్ని గురించి భారత ప్రభుత్వంతో మంతనాలు జరపడంకోసం శ్రీ కెన్నెత్ బి. జాబ్లాస్కీ నాయకత్వానగల అమెరికా ప్రతినిధులపభ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడకు చేరుకొన్నది.

ఆగ్నేయాసియాలోని తాజా సంఘటనలపై భారత్ వైఖరిని తెలుసుకొనడానికి కూడా ఈ ప్రతినిధివర్గం ప్రయత్నిస్తుంది.

శ్రీ జాబ్లాస్కీ, మరికొంతమంది సభ్యులతో కలసి నిన్ననే భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌ను కలుసుకొన్నారు.

అంతకుముందు వారు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి.ఎస్.ఝాతో సమావేశమై ఉత్తర సరిహద్దులలోని పరిస్థితిని గురించి చర్చించారు. ఉత్తరసరిహద్దులలో చైనీయుల దురాక్రమణపూరితమైన కార్యకలాపాలను గురించి, సిక్కిం సరిహద్దులో చైనాసేనల మోహరింపును గురించి, శ్రీ ఝా వారికి వివరించినట్లు తెలుస్తున్నది.

జాబ్లాస్కీ ప్రతినిధివర్గానికి ఇక్కడి రాజకీయవర్గాలవారు హార్దిక ప్రాముఖ్యాన్ని యిస్తున్నారు. చైనా దురాక్రమణను ప్రతిఘటించడంకోసం భారత్‌కు ఆర్థిక, సైనిక సహాయాన్ని పునరుద్ధరించడానికి అమెరికా ఆర్యక్షుడు జాన్సన్ ఈ ప్రతినిధివర్గం నివేదిక ఆధారంగానే నిర్ణయాన్ని తీసుకొనగలరు.

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి వచ్చే ఫిబ్రవరిలో వాషింగ్టన్ వెళ్లబోవుగా, ఈ బృందం తన నివేదికను శ్రీ జాన్సన్‌కు సమర్పించారు.

ఏడుగురు డెమొక్రాట్లు, నల్గురు రిపబ్లికన్లు వున్న అమెరికా ప్రతినిధివర్గం డిసెంబరు 10 వరకు భారత్‌లో వుంటుంది. ప్రధాని శాస్త్రి ప్రభృతులను కూడా వారు కలుసుకొంటారు.

గూడూరు గ్లాస్ ఫ్యాక్టరీ అమ్మకానికి నిర్ణయం

మంత్రి గురుమూర్తి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 3: గూడూరు గ్లాసు ఫ్యాక్టరీకి రు 4 లక్షలు నష్టం వచ్చినందువల్ల అమ్మడానికి ప్రమాణ చెయ్యమని పరిశ్రమల శాఖ డైరెక్టరును కోరమని కార్మిక శాఖ మంత్రి శ్రీ బి. విఠలమూర్తి, శ్రీ వై. సి. రంగారెడ్డి వివరణకు బదులుగా ఈ వేళ శాసన పరిషత్తులో చెప్పారు.

తంతి, తపాలా శాఖ

1967 మార్చి 31 వ తేదీతో అంతమయ్యే కాలమువరకు చిత్తూరు, కడప జిల్లాలకుచెందిన ఒకటేగా పిర్యాలు చేయబడిన జోన్‌లో తంతి, తపాలాశాఖకు చెందిన భవనముల వార్షిక మరమత్తులు, ఇతర చిన్న పనులకు (సుమారు విలువ రు. 5,000/—) నిర్వహించుటకు రాష్ట్ర పి. డబ్ల్యు. డి., హైవేస్, సి. పి. డబ్ల్యు. డి. మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్, రైల్వేలకు చెందిన అనుమతించబడిన కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు భారతీయులనే పరవుపై డివిజనల్ ఇంజనీర్, టెలిగ్రాఫ్స్, కర్నూలు వారి ఆఫీసునుండి పొందవచ్చును. DA-6(451 /65

1965 డిసెంబరు 1 నుండి

క్రింది విషయాలు జ్ఞాపకం వుంచుకోండి

1. ఇనిలాండ్ పోస్టు విషయంలో ప్రభుత్వపు కరెన్సీ మరియు బ్యాంకునోట్లు వాటి అసలు విలువకే ఇన్సూర్ చేయబడాలి.
2. పోస్టుద్వారావ్యాపారపు వస్తువులను ఇన్సూరుచేసే గరిష్ఠ పరిమితి రు 5000/- నుండి రు. 10,000/- కు పెంచబడింది.
3. బంగారు నాణెములు లేక ఇండియా, బంగారు కడ్డీలు రు. 2,500/- వరకు మాత్రమే ఇన్సూరు చేయబడతాయి.
4. రు 5,000/- వరకు ఇన్సూరెన్స్ రుసుములో మార్పు వుండదు, రు 5,000/- పైబడి [illegible] వెయ్యి రూపాయిలకు, దానిలో భాగానికి 1 రూపాయి వసూలు చేస్తారు.

భారత తంతి, తపాలాశాఖ

DA—65/487

ఈ సీటుమీద



సైకిలింగ్‌లో హాయిని తెలుసుకోగలుగుతారు

WRIGHTS

రైట్స్ ఒలింపిక్ సాడిల్

హాయిని కల్గించడానికి డిజైను కావింపబడ్డాయి...చాలాకాలం మన్నడానికి డిజైను కావింపబడ్డాయి...ప్రతిదినము సైకిలింగ్ ఉల్లాసవంతంగా చేయడానికి డిజైను కావింపబడ్డాయి.

మీకు హాయిగావుండటానికి సీటుపైన ఉండే మన్నికతమైన బట్ పర్యము మెత్తగా వంగినా ఏకధాటిగా తొక్కుచున్నా రూపం చెడకుండా దిట్టంగా ఉంటుంది. దాని మూడు కాయిల్డ్ స్ప్రింగులు అన్ని దెబ్బలను తట్టుకుంటాయి. రైట్స్ ఒలింపిక్ సాడిల్ సైకిల్ తొక్కడాన్ని తేల్లగావంతం చేస్తుంది.

రైట్స్ ఒలింపిక్ సాడిల్స్ రెండు రకములుగా లభిస్తాయి-90/3B మూడు పురుటిగా వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్ మరియు 95/1S. సాధారణ వైరు వెనుక కాయిల్ స్ప్రింగ్ - రెండుకూడ ముందు లూప్ పిడింగులు కలవి

తయారుచేయువారు:

ది రైట్ సాడిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు-53

ప్రొప్రైటర్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు.

RWT-WS-2458B



చలిగాలి మీ వ్యాధి నిరోధక శక్తిని తగ్గిస్తుంది. ముక్కు లోపలి చర్మంలోని వ్యాధి నిరోధకాలన్నీ నీరసించి పోతాయి. సాధారణ జలుబులకు మూలకారణ మనబడే విషక్రిములు నాసికా నిరోధకాలను దాటి ముక్కు లోపలి చర్మాన్ని ప్రకోపింపజేసి శ్లేష్మ ద్రవాన్ని ఎక్కువగా జనింపజేయడంవల్ల ముక్కు ఓడుతూ ఉంటుంది.

కాని మీరు బాధపడవలసిందేనా?

సాధారణ జలుబు లకు నివారణ ఇంకా కనిపెట్టలేదు. కనీసం మీరు చేయగలిగిందేమంటే చలిగాలి తగలకుండా వెచ్చని దుస్తులు వేసుకొని జలుబును ఎక్కువచేసే దుమ్ము, చలిగాలి తగలకుండా పూర్తిగా విశ్రమించడమే. ఏది ఎలాఉన్నా, పడిశం జలుబు ఉన్నప్పటికీ, ముక్కు దిబ్బడను పోగొట్టుకోవచ్చు.

నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ త్వరగా గుణాన్నిచ్చే 'నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్' ముక్కు దిబ్బడను అమోఘంగా కుదిర్చే మందుల నన్నిటిని కలిపి తయారు చేయబడినది. ముక్కు దిబ్బడ తగ్గిపోయి హాయిగా గాలిని శ్వాసింపజేసి ప్రకోపించిన నాసికా ద్వారాలలోని చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. అప్పుడప్పుడు అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్‌లోని శక్తివంతమైన మందులను పీల్చడంవల్ల హాయిగా ఉంటుంది. సరియైన జాగ్రత్త తీసుకుంటే జలుబు తగ్గిపోతే

చలికాలం తేమకి అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ అవసరానికి అందుబాటుగా ఉంచండి.

అమృతాంజన్ లిమిటెడ్‌వారి ఇన్‌హేలర్ -శీఘ్రంగా గుణాన్ని కలిగించే నాసల్-సైనస్ డి-కన్‌జస్టెంట్

అమృతాంజన్ లిమిటెడ్ మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

AMRUTANJAN INHALER

AMRUTANJAN LTD

విజయీభవ ! దిగ్విజయీభవ !

జయంమనదే!

అనే
విజయ నినాదాలతో
ముందుకు సాగిపోటూ
దేశ రక్షణ కొరకు ప్రాణా
లొడ్డుతున్న మన వీర జవానుల
సంక్షేమంకోసం, తోటి కళాకారులతో
కలిసి జోలికట్టుకుని వాడవాడలా
యాచన ద్వారా, ప్రదర్శనల
ద్వారా నిధి సేకరణకు
నడుంకట్టి యాత్ర
సాగిస్తున్న

శ్రీ యస్. టి. రామారావు

గారి దేశభక్తికి, ప్రజాసేవకు
మా ధన్యవాదాలు.

వారి యీ కృషి దిగ్విజయం కావాలని
ఆకాంక్షిస్తున్నాం !

నవజ్యోతి ఫిలిమ్స్,
మద్రాస్ - 17

ఆహార సమస్యలో పార్టీ రాజకీయాల ప్రమేయంవల్ల అనర్థం : లోక సభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 2:

కేంద్రం - రాష్ట్రాల మధ్య, మిగులు కొరత ప్రాంతాల మధ్య వివాదాల విషయంలోను, పి ఎల్. 480 ఒప్పందం విషయంలోను రాజకీయాలను జొప్పించడేసి నందువల్లనే దేశంలో ఆహారపరిస్థితి ఇంతి క్లిష్టరూపం ధరించిందని నేడు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు కూడా విమర్శించారు

దేశంలో నీటివనరుల అభివృద్ధి కూడా ముటా రాజకీయాల నేలలతో కీలుబొమ్మ అయినదని, ఆహార సమస్యపై చర్చ సందర్భంలో ఒక సభ్యుడు ఫిర్యాదు చేశాడు.

ఈ సమస్యను పరిష్కరించేందుకై ఆహార, వ్యవసాయ విధానాలను కేంద్రం అమలు జరిపేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని సభ్యులు సూచించారు.

గుత్తగా ఆహార ధాన్యాల సేకరణ, దేశమంతటా ఒకే ధరల విధానం ప్రవేశపెట్టడం ఆహార క్లిష్ట పరిస్థితికి పరిష్కారం కాగలదని మరి కొందరు తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

పి. ఎల్. 480 ఒప్పందం ఉపయోగంపై సభ్యులు పరస్పర విరుద్ధాభిప్రాయాలనువ్యక్తం చేశారు.

శ్రీ కె. హనుమంతయ్య (కాంగ్రెస్) మాట్లాడుతూ, ప్రస్తుత సమయం "ఒడిగి" ఉండవలసిన దని, "షరతులతో కూడిన సహాయం" ఆమోదిస్తదం కాదన్న నినాదాన్ని విడిచి పెట్టాలని అన్నారు.

డాక్టర్ లోహియా (సోషలిస్టు) మాట్లాడుతూ రష్యా, అమెరికాలు తమ శ్రేయస్సు దృష్ట్యా, భారత్ విధానంపై తమ ప్రభావం ప్రదర్శించే కృషిని విడిచిపెట్టాలని కోరారు.

మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ మాట్లాడుతూ నిన్న చర్చ ప్రారంభం సందర్భంలో ఆహార, వ్యవసాయ మంత్రి వ్యక్తం చేసిన కొన్ని అభిప్రాయాలు వాస్తవం కాదన్నారు. ప్రస్తుత పరిస్థితి కనీసం ఉత్తర భారతంలోనైనా—ఆహార మంత్రి అభివర్ణించినంత అధ్వాన్నంగా లేదని ఆయన అన్నారు.

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన ప్రభుత్వ శాఖలు అధిక సమన్వయంతో కృషి చేయాలని సభ్యులు సూచించారు. ప్రభుత్వ వ్యవసాయ విధానాలను సమర్థంగా అమలు జరపాలని వారు కోరారు. వ్యవసాయం పట్ల ప్రభుత్వం అశ్రద్ధ చూపుతున్నదని పలువురు విమర్శించారు.

దేశమంతటా గుత్త పద్ధతిని ధాన్య సేకరణ ప్రారంభించాలని, మిగులు రాష్ట్రమైనా, లోటురాష్ట్రమైనా అంతటా ధర ఇదే విధంగా ఉండాలని శ్రీ ఎ. పి. గుప్త (కాంగ్రెసు) సూచించారు.

భారత ఆహార సమస్యకు ప్రభుత్వం అవలంబిస్తున్న తప్పుడు భూసంస్కరణల విధానమే, కారణమని శ్రీ దినేష్ భట్టాచార్య (కమ్యూనిస్టు) విమర్శించారు.

ముఖ్యమైన ఆహార సమస్య కూడా రాజకీయాలకు అతీతంగా లేనందుకు శ్రీ జస్వంత మెహతా (కాంగ్రెసు) విచారం వెలిబుచ్చారు.

ప్రభుత్వ ఆహార విధానాల వైఫల్యంవల్లనే ఆహారం కొరత ఏర్పడుతున్నట్టు శ్రీ పీటర్ అల్వారిస్ (పి. ఎస్. పి) పేర్కొన్నారు. పి. ఎల్, 480 దిగుమతులు దురదృష్టకరమని అయినా నేడు అత్యవసరమని ఆయన అన్నారు

ఉత్తరాలు, తంతులు బట్వాడాలో జాప్యం శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల ఫిర్యాదు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 2—తమ పేరిట, తమ పార్టీ సభ్యులలో పెక్కుమంది పేరిట వచ్చే ఉత్తరాలు, తంతులు సెన్సారయిన తర్వాత బట్వాడా చేయబడుతున్నవని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ నేడు శాసన సభలో ఫిర్యాదు చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ తనకు పంపిన తంతి, సెన్సారయిన పిదప నాలుగు రోజుల తర్వాత చేరినదని, ఆ తంతిని నవంబర్ 26 వ తేదీన పంపగా, 30 వ తేదీన అందినదని ఆయన తెలిపారు.

తమ విషయంలో కూడా ఇదే విధంగా జరుగుతోందని పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. దానిపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని న్యూఢిల్లీ నుంచి వచ్చే అత్యవసర మైన లేఖలు తనకు కూడా చాలా ఆలస్యంగా కొనాలి.

వియత్నాంపై బేషరతు చర్చలకు ఇంకా సిద్ధమే

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, డిసెంబర్ 3:

వియత్నాం పోరాటానికి స్వస్తిచెప్పే నిమిత్తం కమ్యూనిస్టు పక్షంతో బేషరతుగా చర్చలు జరపడానికి అమెరికా సిద్ధంగా వున్నదని అధ్యక్షుడు జాన్సన్ నిన్న పునరుద్ఘాటించారు.

అధ్యక్షుడు జాన్సన్ నిన్న టెక్సాస్‌లోని తమ గ్రామీణ నివాసం నుంచి ఇక్కడి వాణిజ్య వేత్తలతో టెలి ద్వారా సంభాషిస్తూ వర్తకులు, కార్మికులు, వేతనాల, ధరల స్థాయిని నిలకడగా ఉంచడం ద్వారా వియత్నాంలోని అమెరికా సేనలకు మద్దతు నివ్వవలసిందిగా కోరారు.

వియత్నాం సమస్య పరిష్కారానికి అమెరికా ప్రతివారం కమ్యూనిస్టులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతోందని విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ మొన్న చేసిన ప్రకటన తర్వాత అధ్యక్షుడు జాన్సన్ ప్రకటన వెలువడింది.

వియత్నాంలో శాంతిని సాధించడం కోసం బ్రిటన్ ఏర్పాటు చేయదలచిన సమావేశంలో పాల్గొనడానికి అమెరికా సిద్ధ పడగలదని విదేశాంగ మంత్రి శ్రీ రస్క్ నిన్న జాన్సన్ సిటీలో వెల్లడించారు.

గానే అందుతున్నాయని అనగానే సభ్యులు చప్పట్లతో స్వాగతించారు.

శ్రీ వావిలాల : రాష్ట్రాల ముఖ్యమంత్రులపై కూడా ఒక కన్ను వేసి వుంచాలని కేంద్రం భావిస్తున్నట్లుగా వుంది.

శ్రీ అచ్చన్న : ఇది చాలా తీవ్రమైన విషయం. కేంద్రం దృష్టికి దానిని తీసుకొనిరావాలి.

ముఖ్యమంత్రి : బట్వాడాలో ఆలస్యాన్ని గురించి పోస్టుమాస్టర్‌జనరల్‌కు నేనుతెలియజేశాను. జాప్యాన్ని నివారించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పాను.

శ్రీ అచ్చన్న : ప్రతిపక్ష సభ్యుల పేరిట వచ్చే ఉత్తరాలను సెన్సార్ చేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించడంలేదని ముఖ్యమంత్రి చెప్పగలరా ?

సభాపతి : ఈ జాప్యం అంటరి విషయంలోనే జరుగుతోంది. ఇందుకు ఎవరో ఒకరు బాధ్యత వహించాలి. ఆ ఎవరు అనేది తెలుసుకొనాలి.

1965-66
మదరాసు రేసులు
ఆదివారము...5 డిశంబర్, 1965
ది సౌత్ ఇండియా గిన్నీస్
ది ఇండిపెండన్స్ కప్

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17



Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by [illegible] Radhakrishna at the Andhra Patrika Press. Gandi Nagar, Vijayawada-3, Editor : S. Sambhu Prasad. Phone Vijayawada 667 2660